నేటి కందం- నేటికి అందం

పరిపూర్ణమైన క్షమతను
సరియగు పద్ధతిన నిలిపి సంస్థల నడుపన్
వరశక్తి స్కౌటు గావున
జరుపంగావలె ప్రపంచ స్కౌటు దినంబున్

(ఫిబ్రవరి 22 ప్రపంచ స్కౌటు వ్యవస్థాపక దినోత్సవం)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

లెఫ్టినెంట్ గవర్నర్ తో
లొల్లి ఇంకా బెదురుండదు
డబులింజన్ సర్కారుకు
ఢిల్లీలో ఎదురుండదు
గతంకన్నా మంచేమిటో
గమనిస్తరు ప్రజలన్ని
గతితప్పితే పరిపాలన
గల్లంతే ఇక ఆశలన్ని

-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ శనివారం 22-2-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:156 పేజీలు:6 వెల: రూ.1/-

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం: రేవంత్ రెడ్డి

-ఇదే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయం
-600 బస్సులకు ఓనర్లగా మహిళలు
-మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలి
-కోటి మంది మహిళలు మహిళా సమాఖ్యలో చేరాలి
-కార్పొరేట్‌తో సమానంగా మహిళా సంఘాల వ్యాపారం
-నారాయణపేటలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 21:కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా గురుకుల హాస్టల్ ఆవరణలో నేడు జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, కోటి మంది మహిళలను మహిళ సమాఖ్య సభ్యులుగా చేర్పించాలని పిలుపునిచ్చారు. ఒకరోజు కోటి మంది మహిళలతో అవుటర్ రింగ్‌రోడ్డులో ప్రదర్శన నిర్వహించి తెలంగాణ మహిళ శక్తి నిరూపిద్దామన్నారు. ఆ రోజు ఎంపీ డీకే అరుణ సహకారంతో ప్రధాన మంత్రి నరేంద్ర రెడ్డి కూడా ఆహ్వానించుదామని పేర్కొన్నారు.

600 బస్సులకు ఓనర్లగా మహిళలు

మహిళ సంఘాల ద్వారా పలు వ్యాపారాలు చేస్తున్న మహిళలకు పెట్రోల్ బంకు కూడా మంజూరు చేశామని సీఎం తెలిపారు. అలాగే ఆర్టీసీకి బస్సులు అద్దెకు ఇచ్చాలా మహిళ సంఘాలను ప్రోత్సహించినట్లు చెప్పారు. ఆర్టీసీకి ఆరు వందల బస్సులను మహిళ సంఘాలు అద్దె ప్రాతిపదికన ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అంటే ఆరు వందల బస్సులకు ఓనర్లగా మహిళలు అవుతున్నారన్నారు.

కార్పొరేట్‌తో సమానంగా మహిళ సంఘాల వ్యాపారం

కార్పొరేట్ సంస్థలతో సమానంగా మహిళ సంఘాలు వ్యాపారం చేయడానికి ప్రభుత్వం సహకారం అందిస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. హైటెక్ సిటీ సమీపాన ఉన్న శిల్పరామం పక్కన మూడున్నర ఎకరాల భూమిలో మహిళ సంఘాలు ఉత్పత్తులు చేయడానికి తగిన షాపింగ్ కాంప్లెక్స్ సిద్ధం చేస్తున్నామన్నారు. మీరు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ ధ్యేయమన్నారు. అందుకనుగుణంగా మహిళ సంఘాలు నాణ్యతతో కూడిన ఉత్పత్తులు తయారు చేసి ఈ మార్కెట్‌కు ప్రముఖులు వచ్చేలా చేయాలన్నారు.

వెయ్యి మెగా ఓట్ల సోలర్ విద్యుత్ ఉత్పత్తి

పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థల యాజమానులు నిర్వహించే సోలర్ విద్యుత్ ఉత్పత్తి చేసే వ్యాపారం ఆడబిడ్డలకు అప్పగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోలర్ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం మీకే ఇస్తున్నానని చెప్పారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా మీరు వ్యాపారం చేయాలని కోరారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, ఇలా పలు అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి మధ్యాహ్నానికి హెలికాప్టర్‌లో వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం పోలెవల్లి గ్రామానికి చేరుకున్నారు.

అక్కడ ఏటా ఘనంగా నిర్వహిస్తున్న పోలెవల్లి ఎల్లమ్మ జాతరలో పాల్గొన్నారు.

పోలేపల్లి రేణుకా ఎల్లమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీఎంతో పాటు మంత్రులు దామోదర రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు,సీతక్క, ఎంపి డి కె అరుణ, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డితో సహ పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ శ్రీకారం చుట్టారు. మొదటి విడతలో మంజూరైన 72,045 ఇళ్లకు నారాయణపేట జిల్లా అప్పక్?పల్లిలో లాంఛనంగా శంకుస్థాపన చేశారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు, సమాఖ్య భవనం, ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం నారాయణపేట మెడికల్ కాలేజీలో అకడమిక్ బ్లాక్ తో పాటు, ఇతర భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

ఎన్నికల ప్రభావితం కోసమే అమెరికా నిధులు..స్పందించిన విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: భారత దేశ ఎన్నికల్ని ప్రభావితం చేయాలనే ఉద్దేశ్యంతో, 21 మిలియన్ డాలర్లను గత అమెరికా ప్రభుత్వం కేటాయించిందని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేస్తోంది. "కాంగ్రెస్ ఎకో సిస్టమ్", రాహుల్ గాంధీలు ఈ నిధుల్ని వాడుకున్నారని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రంప్ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.." ఈ ఆరోపణలు తీవ్ర ఆందోళ నకరమై నవి"గా అభివర్ణించారు. సంబంధిత అధికారులు వీటిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

"అమెరికా కార్యకలాపాలు ,నిధులకు సంబంధించి అమెరికా పరిపాలన విడుదల చేసిన సమాచారాన్ని మేము చూశాము. ఇవి స్పష్టంగా చాలా బాధ కలిగించేవి. ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం గురించి ఆందోళనలకు దారితీసింది" అని చెప్పారు. ప్రభుత్వం ఈ విషయాన్ని చురుకుగా పరిశీలిస్తోందని, ఈ దశలో వివరణాత్మక బహిరంగ ప్రకటన చేయలేమని అన్నారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని కలిసిన ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకురాలు రేఖా గుప్తా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ మధ్యాహ్నం ఆమె రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ను కలిశారు.

ముందుగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన సీఎం రేఖా గుప్తా.. అక్కడ ద్రౌపదీ ముర్మును మర్యాదపూర్వంగా కలిశారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌లో ఉపరాష్ట్రపతి ధన్‌ఖర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరితోనూ సీఎం ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి కార్యాలయాలు ఎక్స్ వేదికగా పోస్టు చేశాయి.

కాగా, ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా గురువారం మధ్యాహ్నం ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. రామ్‌లీలా మైదానంలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. మంత్రులుగా పర్వేశ్ వర్మ, కపిల్ మిశ్రా, మన్‌జీందర్ సింగ్ సిర్సా, ఆశిష్ సూద్, రవిందర్ ఇంద్రాజ్ సింగ్, పంకజ్ సింగ్ సైతం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సచివాలయంలో రేఖా గుప్తా సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం మొదటి మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఇందులో నిర్ణయం తీసుకున్నారు. కాగా, కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తయ్యింది. ఆర్థిక, రెవెన్యూ శాఖలను సీఎం రేఖా గుప్తా తన వద్ద ఉంచుకున్నారు.

మిర్చి రైతులను ఆదుకుంటాం- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా మిర్చి రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం అని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరామమన్నారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో రామ్మోహన్ నాయుడు,కేంద్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు నేడు భేటి అయ్యారు. మంత్రి అచ్చం నాయుడు, ఏపీ వ్యవసాయ శాఖ అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎపిలో మిర్చి ధరలు పడిపోవడాన్ని ప్రస్తావించారు.. రైతులు మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని, వారిని ఆదుకోవాలని రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ న కోరారు..

ఈ సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ, మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉన్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాలని చూస్తున్నాం అని పేర్కొన్నారు.. 'మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం. మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని రాష్ట్రం రూ.11,600 రూపాయలుగా నిర్ణయించింది. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడం లేదు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా ఇవాళ్టి సమావేశంలో చర్చించాం. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించాం. సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి పెడతాం' అని చెప్పారు.

27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్.. ఈ జిల్లాల్లో ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు !

హైదరాబాద్, ఫిబ్రవరి 21:రాష్ట్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ హోడావుడి నెలకొంది.

ఈ నెల 27న కరీంనగం- ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు, వరంగల్ - నల్గొండ- ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరగనుంది.

ఈ నేపథ్యంలో ఈనెల 27న ఏడు జిల్లాల పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. సీఈవో ఆదేశాల మేరకు ఈ మూడు నియోజకవర్గాల్లో ఓటర్లుగా ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

ఆయా జిల్లాల్లోని ప్రైవేట్ ఉద్యోగులు కూడా ఓటింగ్ లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆయా సంస్థలు, యాజమాన్యాలను ప్రభుత్వం ఆదేశించింది. ఉద్యోగులు ఓటు వేసేందుకు వీలుగా ఆయా సంస్థల యాజమాన్యాలు షిఫ్ట్ లను సర్దుబాటు చేసుకోవాలని సూచించారు.

అన్నిరంగాల్లో విజనరీ నేతలు తయారు కావాలి.. సోల్ సదస్సులో మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: వివిధ రంగాల్లో మార్పు తెచ్చే విజనరీ నేతలు తయారు కావాలని, స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్ షిప్ ఇందుకు ఎంతో దోహదపడుతుందని తాను ఆశిస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో శుక్రవారంనాడు జరిగిన 'సోల్' లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని మాట్లాడుతూ, వికసిత్ భారత్ (అభివృద్ధి భారతం) జర్నీలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ ఇన్‌స్టిట్యూషన్ ప్రారంభించడం ఒక ల్యాండ్‌మార్క్ అవుతుందన్నారు.

"జాతి నిర్మాణంలో పౌరుల అభివృద్ధి కీలకం. మనకు ప్రతి రంగంలోనూ ఉన్నత స్థాయి నాయకులు కావాలి. ఆ దిశగా మన ప్రయాణంలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ కీలకమైన ముందడుగు అవుతుంది" అని మోదీ అన్నారు. గిఫ్ట్ సిటీ సమీపంలో సోల్ కొత్త క్యాంపస్ త్వరలోనే ప్రారంభమవుతుందని, ఆర్కిటెక్చరల్ అచీవ్‌మెంట్ ఇదొక బెంచ్‌మార్క్ అవుతుందని అన్నారు. ఇందుకు సంబంధించిన మోడల్, ప్లాన్‌ను తనకు చైర్మన్ చూపించారని చెప్పారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనే నాయకత్వం అవసరం ఉందని మోదీ చెప్పారు. యువ నేతలతోనే ఇండియాలో మార్పు సాధ్యమని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ప్రధాని గుర్తు చేశారు. వందమంది శక్తివంతులైన యువతీయువకులను తనకు ఇస్తే ఇండియాను మార్చి చూపిస్తానని ఆయన చెప్పేవారని, సరైన నాయకులతో ఇండియా కేవలం ఫ్రీడం పొందడమే కాకుండా గ్లోబల్ లీడర్‌గా కూడా నిలుస్తుందని తాను బలంగా నమ్ముతానని ప్రధాని చెప్పారు.

ఇండియా గ్రోత్ గురించి మోదీ వివరిస్తూ 21వ శతాబ్దిలో వికసిత్ భారత్ కోసం ప్రతి ఒక్క భారతీయుడు ఈరోజు అవిశ్రాంతంగా కృషి చేస్తు?న్నారని చెప్పారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ప్రతి రంగంలోనే ఉత్తమ నాయకత్వం అవసరమని, అది కేవలం రాజకీయాలకే పరిమిత కారాదని అన్నారు. వాణిజ్యం, సైన్స్, టెక్నాలజీ, గవర్నెన్స్‌లోనూ అత్యున్నత నాయకత్వం అవసరమని చెప్పారు. ది స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ రేపటి నేతలను రూపొందిస్తుందనే నమ్మకం తనకుందని, ఇందులో కొందరు రాజకీయాల్లోనూ కీలకం కావచ్చని అన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి సాధించింది అంటే సహజంగా అందులోని సహజవనరుల పాత్ర కీలకంగా ఉంటుంది. అంతకంటే ఎక్కువగా మానవవనరుల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుంది

గుజరాత్ ప్రగతిని ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, గుజరాత్, మహారాష్ట్ర విడిపోయినప్పుడు గుజరాత్ ఎలాంటి వనరులు లేకుండా ఎలా అభివృద్ధి చెందుతుందనే ఆందోళన వ్యక్తమయిందని చెప్పారు. గుజరాత్‌లో బొగ్గు లేదు, కీలకమైన సహజవనరులు లేవు, నీళ్లు లేవు, కేవలం ఎడారి, పాకిస్థాన్ సరిహద్దు అని చెప్పేవారని గుర్తు చేశారు. అయితే ఆ రాష్ట్రంలో ఉన్న నాయకుల కారణంగా గుజరాత్ మంచి అభివృద్ధి సాధించిందని, ఎకనామిక్ పవర్‌హౌస్‌గా నిలిచిందని అన్నారు.

సోల్ కాంక్లేవ్‌లో భూటాన్ ప్రధాని షేరింగ్ తోబ్గే పాల్గొన్నారు. 'సోల్' అనేది మోదీకి వచ్చిన కళాత్మక ఆలోచన అని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. యువతను శక్తివంతగా రూపొందించడంలో మోదీకి ఉన్న అచంచల విశ్వాసానికి ఇది నిదర్శనమన్నారు. తాను ఒక విద్యార్థిగానే ఇక్కడకు వచ్చానని, ప్రపంచంలోనే గొప్ప నేతగా పేరున్న నరేంద్ర మోదీ నుంచి నాయకత్వ పాఠాలు నేర్చుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. సరైన నాయకులు దేశాన్ని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకువెళ్తారని, అలాంటి నాయకుడే మోదీ అని ప్రశంసించారు. మోదీ తనకు పెద్దన్న వంటి వారని అన్నారు.

శ్రీవారి ఆలయ పైకప్పు మరమ్మతులకు శ్రీకారం

తిరుపతి, ఫిబ్రవరి 21:తిరుమల శ్రీవారి ఆలయంలో లీకేజీల నివారణ కోసం టీటీడీ పనులు మొదలుపెట్టింది. ఆలయ ప్రాకారంలోని పలు మండపాలు, ఉప ఆలయాలు?లడ్డూలు, అన్నప్రసాదాలు తయారు చేసే పాటులు నిర్మాణం జరిగి వేల సంవత్సరాలు కావడంతో వాటి పైకప్పులో చాలా ప్రాంతాల్లో పగుళ్లు ఏర్పడ్డాయి. వర్షం కురిసినప్పుడు నీరు లోనికి ప్రవేశిస్తోంది.

ప్రధానంగా పాటులో వర్షపు నీరు లీకేజీ వల్ల ప్రసాదాల తయారీలో ఏర్పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఈ క్రమంలో గతేడాది నవంబరు 18వ తేదీన జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో ఈ సమస్యపై చర్చించి చైర్మన్ బీఆర్ నాయుడు తీర్మానం చేశారు. లీకేజీల నివారణ అంశంలో అనుభవం కలిగిన టీవీఎస్ సంస్థతో ఎంవోయూ కుదుర్చుకున్నారు.

ఈ పనులన్నీ ఉచిత సర్వీస్ కింద చేసేందుకు ఆ సంస్థ అంగీకారం తెలిపింది. ఇందులో భాగంగా ఆ సంస్థకు చెందిన సిబ్బంది లీకేజీ నివారణ పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పగుళ్లను గుర్తించి పూడ్చడంతో పాటు పెయింటింగ్ వేస్తున్నారు..

ఉద్యోగ సంఘాల నిరసనకు తెర..

తిరుపతి, ఫిబ్రవరి 21:టీటీడీ పాలకమండలి సభ్యుడు నరేష్ కుమార్ టీటీడీ ఉద్యోగి బాలాజీ సింగ్‌కు క్షమాపణలు చెప్పాడు. క్షణికావేశంలో తప్పు చేశానని, కలసికట్టుగా మాట్లాడుకుని ఈ సమస్యను పరిష్కరించుకున్నామన్నారు. బాలాజీ పట్ల తాను బాధ్యత రహితంగా వ్యవహరించానని నరేష్ కుమార్ పశ్చాత్తాప పడ్డారు.

"భవిష్యత్ లో ఇలాంటి పరిణామాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. క్షణికావేశంలో చేసిన తప్పు?. ఆయన కుటుంబ సభ్యులు సైతం పశ్చాత్తాప పడ్డారు. సంస్థ ప్రతిష్ట కాపాడే విధంగా అందరూ కృషి చేస్తాం" అని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి అన్నారు.

అసలేం జరిగిందంటే..

రెండు రోజుల క్రితం కర్ణాటకకు చెందిన టీటీడీ పాలక మండలి సభ్యుడు నరేష్ కుమార్? వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకుని? మహాద్వారం దగ్గరకు వచ్చారు. అయితే మహాద్వారం వద్ద ఉన్న బాలాజీ అనే ఉద్యోగి గేటు తీసేందుకు అంగీకరించలేదు. దీంతో బోర్డు సభ్యుడు అగ్రహంతో ఊగిపోయాడు. గేటు తాళం తీయని బాలాజీ అనే ఉద్యోగిని దూషించాడు.

వెంటనే అక్కడికి వచ్చిన టీటీడీ వీజీవో సురేంద్ర, పోటు ఏఈవో మునిరత్నం బోర్డు సభ్యుడు నరేష్ కుమార్‌కు సర్దిచెప్పి మహాద్వారం గేటు తీసి బయటకు పంపించారు.

అయితే, టీటీడీ పాలకమండలి సభ్యుడు నరేష్‌కుమార్‌కి వ్యతిరేకంగా ఉద్యోగుల ఆందోళనకు దిగారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ముందు టీటీడీ ఉద్యోగులు బైఠాయించి నిరసన తెలిపారు. టీటీడీ పాలకమండలి సభ్యుడు నరేష్ కుమార్‌ను తక్షణం తొలగించాలన్నారు. తిరుమల శ్రీవారి ఆలయం దగ్గర టీటీడీ ఉద్యోగిని తిట్టిన బోర్డు సభ్యుడు నరేష్ కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఉద్యోగులు కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అంబర్‌పేట్ ప్రేమ్‌నగర్‌కు చెందిన నలగురు విద్యార్థుల ఆచూకీ లభ్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 21: అంబర్‌పేట్ ప్రేమ్‌నగర్‌కు చెందిన ఓ నలుగురు విద్యార్థులు బుధవారం సాయంత్రం అదృశ్యమైన సంగతి తెలిసిందే. దాదాపు 24 గంటల తర్వాత ఆ పిల్లల ఆచూకీ లభ్యం కావడంతో తల్లిదండ్రులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ నలుగురు విద్యార్థులు యాదగిరిగుట్టలోని తమ బంధువుల ఇంట్లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పిల్లలను హైదరాబాద్‌కు తీసుకొచ్చేందుకు అంబర్‌పేట్ పోలీసులు యాదగిరిగుట్టకు వెళ్లారు.

ప్రేమ్‌నగర్‌కు చెందిన ఎండి అజమత్ అలీ(13), కొండ్‌పేట తేజ్‌నాథ్ రెడ్డి(13), నితీష్ చౌదరి(13), కోరే హర్ష వర్ధన్(13) నలుగురు ఎనిమిదో తరగతి చదువుతున్నారు. నలుగురు కలిసి బుధవారం నుంచి కన్పించకుండా పోయారు. వెంటనే అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ధరణి పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలి..!

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21:పెద్దపల్లి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీ లాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను వివిధ సెక్షన్ల పనితీరును పరిశీలించారు. అనంతరం ధరణి పెండింగ్ ఫైల్స్‌పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ధరణి పెండింగ్ ఫైల్స్ గురించి ఆరా తీశారు. పెండింగ్ ఫైల్స్‌ను వెంటనే పూర్తి చేయాలన్నారు అధికారులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.

పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని బన్సీలాల్ అధికారులను ఆదేశించారు. కుల ధృవీకరణ, జనన ధృవీకరణ పత్రాల కోసం వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేయాలని సూచించారు. భూముల రిజిస్ట్రేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా పని చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దర్ జేకే మోహన్, డిప్యూటీ తహశీల్దార్ రమేష్ నాయక్ ఉన్నారు.

కుంభమేళాకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: మహా కుంభమేళా కు వెళ్తూ ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. వారు ప్రయాణిస్తున్న క్రూయిజర్ జీపు ను లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.

ప్రమాదంలో మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారణాసి జిల్లా లోని మీర్జా మురారాపోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది.

సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రులకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని లడగేరి ఏరియాకు చెందిన 14 మంది క్రూయిజర్ జీపులో మహా కుంభమేళాకు బయలుదేరారు.

వారు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి జిల్లా మీర్జా మురారా పోలీస్ స్టేషన్ పరిధిలోని రూపాపూర్ గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో క్రూయిజర్ జీపులోని ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ సహా మిగతా ఇద్దరు క్షేమంగా బయటపడ్డారు.

యువతను భాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దే స్కౌట్స్ అండ్ గైడ్స్

(22 ఫిబ్రవరి "ప్రపంచ స్కౌట్స్ దినోత్సవం" సందర్భంగా)

స్కౌటింగ్ ఆలోచనలకు తుది రూపమిచ్చి వ్యవస్థాపకుడిగా పేరుగాంచిన రాబర్ట్ బాడెన్ పోవెల్‌తో పాటు వారు సహధర్మచారిణి ఓలావె బాడెన్ పోవెల్ జన్మదినం 22 ఫిబ్రవరి (1857) సందర్భంగా ప్రతి ఏట 22 ఫిబ్రవరిన ప్రపంచవ్యాప్తంగా విద్యాలయాల్లో "ప్రపంచ స్కౌట్స్ దినోత్సవం లేదా వరల్డ్ స్కౌట్స్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. విశ్వ స్కౌటింగ్ సంఘాలతో పాటు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలు ఘనంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నాయి. 1908లో బాయ్ స్కౌట్స్‌ను ప్రారంభించిన రాబర్ట్ బాడెన్ పోవెల్, 1910లో గర్ల్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను స్థాపించారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక పరిపక్వత, దేశభక్తి, వ్యక్తిత్వ విస్తారం, ప్రతికూలతలను ఎదుర్కోవడం, ఆధ్యాత్మిక అనుభూతులు పెంచడమే లక్ష్యంగా పాఠశాల బాలలకు సైనిక శిక్షణ తరహాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ గొడుగు కింద శాస్త్రీయ శిక్షణను అనాదిగా అందించడం జరుగుతున్నది. ప్రపంచ స్కౌట్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులు, స్కౌట్ ఆఫీసర్లు, విద్యాలయాలు ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్నారు.

భారత్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం :

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విశిష్ట సేవలను గుర్తించిన ఐరాస ప్రస్తుతిస్తూ "శాంతి దూత లేదా సందేశకులు"గా గుర్తించడం ముదావహం.

భారత ప్రభుత్వ చొరవతో 1950లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభం కావడంతో పాటు 1951లో ఆల్ ఇండియా గర్ల్స్ గైడ్స్ సంస్థ ఏర్పడింది. నేడు దేశవ్యాప్తంగా 57 లక్షల పిల్లలు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను పొందుతున్నారు. భారత్ స్కౌట్స్‌లో 3 – 5 ఏండ్ల పిల్లల్ని బన్నీస్‌గా, 5 – 10 ఏండ్ల విద్యార్థులను కబ్స్‌గా, 10 – 17 ఏండ్ల విద్యార్థులను స్కౌట్స్‌గా, 17 – 25 ఏండ్ల యువతను రేంజర్స్‌గా పిలవడం జరుగుతుంది.

తెలుగు రాష్ట్రాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ :

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 18,510 మంది స్కౌట్స్, 15,150 మంది గైడ్స్‌గా శిక్షణ పొందుతుండగా, తెలంగాణలో 9,145 మంది స్కౌట్స్, 6,489 మంది గైడ్స్ శిక్షణ పొందుతున్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఇతర విద్యార్థులతో పోల్చితే స్పష్టమైన గుణాత్మక తేడాను గమనించవచ్చు.

బాధ్యత కలిగిన రేపటి పౌర సమాజ స్థాపనకు నేటి బాలలను తగు రీతిలో మలుచుకోవడానికి ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌లతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ కూడా అమూల్య సేవలను అందించడం హర్షణీయం.

22 ఫిబ్రవరి రోజన "ప్రపంచ ఆలోచనా దినం లేదా వరల్డ్ థింకింగ్ డే"ను కూడా పాటించడం జరుగుతుంది. గర్ల్ గైడింగ్, గర్ల్ స్కౌటింగ్ చిన్నారులను వినియోగించుకొని వరల్డ్ థింకింగ్ డే నిధులను కూడా సమీకరించడం జరుగుతుంది. వరల్డ్ థింకింగ్ డే ఇతివృత్తంగా "అవర్ స్టోరీ" అనే అంశాన్ని తీసుకొన్నారు.

–డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఢిల్లీలో 'సోల్ నాయకత్వ సదస్సు' తొలి సంచికను ప్రారంభించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:ఫిబ్రవరి 21, ఉదయం 11 గంటల సమయంలో న్యూఢిల్లీలోని భారత మండపం వేదికగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'సోల్ నాయకత్వ సదస్సు' తొలి సంచికను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆయన వేదికనుద్దేశించి ప్రసంగిస్తారు. గౌరవ అతిథి హోదాలో పాల్గొనే భూటాన్ రాజు దాషో షెరింగ్ టోబ్గే కీలకోపన్యాసం చేస్తారు.

ఫిబ్రవరి 21, 22 తేదీల్లో నిర్వహించే సోల్ నాయకత్వ సదస్సులో రాజకీయాలు, క్రీడలు, కళలు, మీడియా, ఆధ్యాత్మికం, ప్రజాపాలన, వాణిజ్యం, సాంఘిక రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని, నాయకత్వానికి సంబంధించి తమ దృక్కోణాలు, తమ జీవితాల్లోని స్ఫూర్తిదాయక అంశాలను పంచుకుంటారు. సదస్సు సహకారానికి, నాయకత్వ ఆలోచనలకు పెద్దపీట వేస్తుంది. విజయాల నుంచే కాక, పరాజయాల నుంచీ పాఠాలు నేర్చుకోగలమన్న స్ఫూర్తిని యువతకు కల్పిస్తుంది.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే నిబద్ధత గల నాయకులను తయారుచేయాలన్న ఆశయంతో గుజరాత్ లోని స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్షిప్ (సోల్) ప్రారంభమవుతోంది. సక్రమమైన శిక్షణ ద్వారా దేశ రాజకీయ నాయకత్వాన్ని తయారుచేయాలని, ఈ క్రమంలో కేవలం రాజకీయ వారసత్వం ఆధారంగా వచ్చే అభ్యర్థులకే కాక, ప్రతిభ, అంకితభావం, ప్రజా సేవపట్ల ఆసక్తి ఆధారంగా పైకొచ్చిన వారికి చేయూతనందించాలని సంస్థ ఆశిస్తోంది. నేటి సమాజంలోని సంక్లిష్టమైన సవాళ్ళను ఎదుర్కొనే నాయకత్వానికి అవసరమైన దృక్పథం, నైపుణ్యాలను సోల్ సంస్థ శిక్షితులకు అందిస్తుంది.

సర్వేలన్నీ బీజేపీ వైపే.. కేంద్ర మంత్రి

కరీంనగర్, ఫిబ్రవరి 21:ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ సర్వే చూసినా బీజేపీ బలపర్చిన అభ్యర్థుల విజయం తథ్యమని చెబుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలియజేశారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార వ్యూహంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ?. ఈ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలంతా తమ పౌరుషాన్ని, దమ్ము చూపాలన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా గెలిపించే బాధ్యత తీసుకుంటామన్నారు.

తెలంగాణలో బీజేపీని ఒక్కసారైనా అధికారంలోకి తీసుకురావాలని లక్షలాది మంది కార్యకర్తలు కల కంటున్నారని, ఎంతో మంది ఆ కల నెరవేరకుండానే చనిపోయారన్నారు. ఈసారి బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమన్నారు. నక్సలైట్ల తూటాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ నాయకులకే ఉందన్నారు. పెద్దపల్లి జిల్లాలోనూ గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, దుగ్యాల ప్రదీప్ రావు, కాశీపేట లింగయ్య, కోమాల అంజనేయులు వంటి వారిని చంపాలని నక్సలైట్లు పెద్ద పోస్టర్లు కూడా వేశారన్నారు. అయినా భయపడకుండా నక్సలైట్లకు ఎదురొడ్డి పోరాడి కాషాయ జెండాను రెపరెపలాడించారన్నారు.

బీసీలకు రిజర్వేషన్ల పేరుతో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. మనకు గోత్రం, జన్మ నామం, జన్మ నక్షత్రం ఉంటుందని, మన సంప్రదాయాలు వేరని, మరి హిందువుల జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారన్నారు. ఒకవైపు బీసీ జనాభాను తగ్గించి చూపుతున్నారని, ఇంకోవైపు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, అందులో 10శాతం ముస్లింలకే ఇస్తున్నారన్నారు. బీసీలకు ద్రోహం చేస్తుంటే ఎట్లా ఊరుకుంటామని, అందుకే బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బిల్లు పంపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదన్నారు. వెనక్కు తిరిగి వంపుతామని, ముస్లింలను మినహాయించిన తరువాతే బీసీ బిల్లును ఆమోదిస్తామన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యలతోపాటు బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.



ఐదు రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు ఆర్థిక సాయం అందించేందుకు ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:2024లో వరదలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుపానులు సంభవించిన ఐదు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీ (హెచ్ఎల్‌సీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి (ఎన్డీఆర్ఎఫ్) ద్వారా ఐదు రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు ఆర్థిక సాయం అందించేందుకు ఆమోదం తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొన్న ఐదు రాష్ట్రాల ప్రజలకు చేయూత అందించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సంకల్పాన్ని ఈ నిర్ణయం తెలియజేస్తుంది.

ఎన్డీఆర్ఎఫ్‌లో అందుబాటులో ఉన్న వార్షిక ప్రారంభ నిల్వలో 50 శాతం సర్దుబాటుకు లోబడి ఐదు రాష్ట్రాలకు కేంద్రం తరఫున రూ.554.99 కోట్ల ఆర్థికసాయం అందించేందుకు హెచ్ఎల్‌సీ ఆమోదం తెలిపింది. ఈ మొత్తంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు, నాగాలాండ్‌కు రూ.170.99 కోట్లు, ఒడిశాకు రూ.255.24 కోట్లు, తెలంగాణకు రూ.231.75 కోట్లు, త్రిపురకు రూ.288.93 కోట్లు కేటాయించారు.

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ఎస్డీఆర్ఎఫ్) లో ఇప్పటికే ఆయా రాష్ట్రాలకు కేంద్రం విడుదల చేసిన నిధులకు అదనంగా ఈ ఆర్థిక సహాయం ఉంటుంది. 2024-25 లో కేంద్ర ప్రభుత్వం దేశంలోని 27 రాష్ట్రాలకు రూ.18,322.80 కోట్ల ఎస్డీఆర్ఎఫ్ నిధులను విడుదల చేసింది. 18 రాష్ట్రాలకు ఎన్డీఆర్ఎఫ్ నుంచి రూ.4,808.30 కోట్లు కేటాయించగా, 14 రాష్ట్రాలకు రాష్ట్ర విపత్తు ఉపశమన నిధి (ఎస్డీఎంఎఫ్) నుంచి రూ.2208.55 కోట్లు, 8 రాష్ట్రాలకు జాతీయ విపత్తు ఉపశమన నిధి (ఎన్డీఎంఫ్) నుంచి రూ.719.72 కోట్లు కేంద్రం విడుదల చేసింది.

ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన అనంతరం అధికారిక ఉత్తర్వులు వెలువడేంత వరకు ఎదురు చూడకుండా కేంద్ర అంతర మంత్రిత్వ బృందాల (ఐఎంసీటీ)ను ప్రభుత్వం నియమించింది.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా వ్యవహరించింది

–దాని వల్లే ఢిల్లీలో బీజేపీ గెలిచింది : బీఎస్పీ నేత మాయావతి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి గట్టి కౌంటర్ ఇచ్చింది బీఎస్పీ నేత మాయావతి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ వ్యవహరించిందని, దాని వల్లే ఢిల్లీలో బీజేపీ గెలిచినట్లు మాయావతి పేర్కొన్నారు. అయితే ఎన్నికల సమయంలో.. ఇండియా కూటమికి బీఎస్పీ మద్దతు ఇవ్వలేదని, ఇది నిరుత్సాహానికి గురిచేసినట్లు ఇటీవల రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బెహన్‌జీ తమతో కలిసి పనిచేస్తే, బీజేపీ నెగ్గేది కాదన్నారు. రాహుల్ చేసిన ఆరోపణలకు ఇవాళ మాయావతి కౌంటర్ ఇచ్చారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆమె పోస్టు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ పనిచేసిందన్న విషయం అందరికీ తెలుసు అని, దాని వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చినట్లు ఆమె ఆ పోస్టులో పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ దారుణమైన పరిస్థితిలో ఉందని, కనీసం ఆ పార్టీ అభ్యర్థులకు చాలా చోట్ల డిపాజిట్ కూడా దక్కలేదని ఆమె తెలిపారు. ఇతరుల పట్ల వేలు పెట్టి చూపే ముందు, తన స్వంత వ్యవహారాల గురించి సమీక్ష చేసుకోవాలని కాంగ్రెస్ నేతకు మాయావతి సూచన చేశారు. ఢిల్లీలో ఏర్పడిన బీజేపీ సర్కారుకు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడం పెను సవాల్‌గా మారనున్నట్లు మాయావతి ఆరోపించారు.

పేదలు, వృద్ధులను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోంది

–తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ అమలు చేయడంలేదు –ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి

హైదరాబాద్ ఫిబ్రవరి 21 (ఎక్స్ ప్ర న్యూ స్);: తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ అమలు చేయడంలేదని బిజెపి ఎంపి పురంధేశ్వరి తెలిపారు.

కరీంనగర్ లో ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి పర్యటించిన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. పేదలు, వృద్ధులను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందని విమర్శలు గుప్పించారు.

బిసిల్లో ముస్లింలను చేర్చడాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆలోచించి, ప్రణాళికలు జరపాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ కులంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదని చురకలంటించారు. బిసిలను అవమానపరిచేలా రేవంత్ మాట్లాడారని పురంధేశ్వరి ధ్వజమెత్తారు.

ఇన్నోవేట్2ఎడ్యుకేట్

– సరదాగా, వినూత్న పద్ధతుల్లో నేర్చుకోవడం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:పిల్లల్లో నేర్చుకొనే అనుభూతులను పెద్ద ఎత్తున మార్చివేయాలనే ఉద్దేశంతో ఇన్నోవేట్ 2ఎడ్యుకేట్ పేరిట చేతులతో నిర్వహించే ఒక పరికరాన్ని రూపకల్పన చేసే పోటీని (ఇన్నోవేట్2ఎడ్యుకేట్ హ్యాండ్‌హెల్డ్ డివైస్ డిజైన్ చాలెంజ్) నిర్వహించబోతున్నారు. క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్ సీజన్ 1 లో ఓ భాగమిది. దీనిని వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమిట్ (వేవ్స్)లో భాగంగా నిర్వహిస్తారు. వేవ్స్ ముఖ్యంగా నాలుగు అంశాలపై దృష్టి సారిస్తోంది. అవి.. సమాచారం– విజ్ఞానంతోపాటు వినోదాన్ని అందించడం; ఏవీజీసీ–ఎక్స్ఆర్; డిజిటల్ మీడియాతోపాటు నవకల్పన; ఇంకా, చిత్రాలు (ఫిలింస్). వేవ్స్‌లోని రెండో ముఖ్యాంశంగా ఏవీజీసీ–ఎక్స్ఆర్ (అంటే.. యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్‌తోపాటు ఆగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ, మెటావర్స్ వంటి అత్యాధునిక టెక్నాలజీలు)ను ఎంచుకొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఇండియన్ డిజిటల్ గేమింగ్ సొసైటీత (ఐడీజీఎస్) భాగస్వామ్యంతో సమాచార, ప్రసార శాఖ ఏర్పాటు చేస్తోంది. నవకల్పన భాగస్వామిగా హ్యాక్2స్కిల్ (, నైపుణ్యాలను బోధించే భాగస్వామిగా ఐసీటీ అకాడమి వ్యవహరిస్తాయి.

ఇంతవరకు మొత్తం 334 మంది అభ్యర్థులు నవోదు ఘట్టాన్ని ముగించారు. వారిలో విదేశాలకు చెందిన వారు ముగ్గురున్నారు.

విద్యావిషయకమైన ఉపకరణం మూలరూపాన్ని (ప్రోటోటైప్) తయారు చేయడానికి ఉద్దేశించిన ఈ పోటీలో.. విద్యా రంగంతో ముడిపడ్డ వారు, డిజైనర్లు, ఇంజినీర్లు, ఆవిష్కర్తలు పాల్గొనవచ్చు. ఆ ఉపకరణం:

ప్రధానంగా చేతుల్తో పట్టుకోవడానికి అనువుగా ఉంటూ, విద్యతోపాటు వినోదాన్ని కలగలిపే ఓ కొత్త తరహా ఉపకరణానికి రూపకల్పన చేయాల్సిందిగా ఈ పోటీకి నిర్దేశించిన మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. ఈ కింద పేర్కొన్న మార్గదర్శకసూత్రాలను పోటీలో పాల్గొనే వారు పాటించాలి :

ఇన్నోవేట్2ఎడ్యుకేట్ పోటీ మాధ్యమం ద్వారా సృజనాత్మకతను, నవకల్పనను ఉత్తేజదాయక బహుమానాలతో సత్కరించనున్నారు. విజేతలు నగదు బహుమతుల్ని అందుకోవడంతోపాటు మూలరూపం (ప్రోటోటైప్) కు రూపకల్పన ప్రక్రియలో మద్దతును పొందుతారు. వారు తమ డిజైన్లను ప్రధాన ఈవెంట్లలో ప్రదర్శించే అవకాశాన్ని చేజిక్కించుకొంటారు.

మూలరూపాన్ని తయారు చేయడానికి సహకారం: విజేతగా నిలిచే ప్రోటోటైప్ కు మెరుగులు దిద్ది, తుదిరూపాన్నివ్వడంలో సహాయాన్ని అందిస్తారు.

ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం: బహుమతిని గెలిచిన డిజైనును ఇండియన్ డిజిటల్ గేమింగ్ సొసైటీ (ఐడీజీఎస్) కీలక కార్యక్రమాల్లో ప్రదర్శనకు అనుమతించడంతోపాటు ఆసక్తిని తెలియజేసే పెట్టుబడిదారులకు, తయారీదారు సంస్థలకు ఈ డిజైనును చూపుతారు.

పైలట్ల కోసం డిజిటల్ లైసెన్సును ప్రారంభించిన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:పైలట్ల కోసం ఎలక్ట్రానిక్ పర్సనల్ లైసెన్స్ (ఈపీఎల్)ను పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు ఈ రోజు ప్రారంభించారు. దేశ పౌర విమానయాన రంగాన్ని ఆధునికీకరించడంతో పాటు భద్రతను, రక్షణను, సామర్థ్యాన్ని విస్తరించే దిశగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసీఏవో) అనుమతితో ఈ అత్యాధునిక వ్యవస్థను ప్రారంభించిన రెండో దేశంగా భారత్ నిలిచింది.

పైలట్ల వ్యక్తిగత లైసెన్సుకు డిజిటల్ రూపమే ఈపీఎల్. ఇది పైలట్లకు ముద్రించి ఇచ్చే సంప్రదాయ లైసెన్స్ స్థానాన్ని భర్తీ చేస్తుంది. ఈజీసీఏ మొబైల్ అప్లికేషన్ ద్వారా దీన్ని సురక్షితంగా ఉపయోగించుకోవచ్చు. ఈ పక్రియ భారత ప్రభుత్వం అనుసరిస్తున్న 'సులభతర వ్యాపారం', 'డిజిటల్ ఇండియా' విధానాలకు అనుగుణంగా సజావుగా, పారదర్శకంగా సాగుతుంది. ఈపీఎల్, ఐసీఏవో సవరణ 178 నుంచి వ్యక్తిగత లైసెన్సింగ్ అనుబంధం–1 ను అనుసరిస్తుంది. ఇది భద్రతను, సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా ఎలక్ట్రానిక్ లైసెన్సులు ఉపయోగించేలా సభ్యదేశాలను ప్రోత్సహిస్తుంది. పౌర విమానయాన రంగంలో మనకంటే ముందున్న దేశాలు ఇప్పటికీ ఈ వ్యవస్థలను రూపొందించే ప్రక్రియలోనే నిమగ్నమై ఉన్నాయి. డిజిటల్ పౌర విమానయాన పరిష్కారాలను అనుసరించడంలో భారత్ ముందంజలో ఉంది.

"భారత పౌర విమానయాన రంగం వేగంగా పురోగతి సాధిస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో సుమారుగా 20,000 మంది పైలట్ల అవసరం ఉంది. పౌర విమానయాన రంగానికి పైలట్లే వెన్నెముక. ఈజీసీఏ, ఈపీఎల్ సహకారంతో ప్రపంచవ్యాప్తంగా వారికి ఉద్యోగాలను కల్పించేందుకు వినూత్నమైన, సాంకేతిక ఆధారిత పరిష్కారాలను వినియోగిస్తున్నాం. అదే సమయంలో భద్రతా కార్యకలాపాల్లో భాగంగా వారి వివరాలను తక్షణమే ఉపయోగించుకొనేలా అందుబాటులో ఉంచుతాం" అని కేంద్ర మంత్రి అన్నారు.

ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందు స్మార్ట్ కార్డు రూపంలో ఇప్పటి వరకు 62,000 లైసెన్సులను పైలట్లకు డీజీసీఏ అందించింది. 2024లో ముద్రించిన కార్డుల రూపంలో 20,000 అంటే సగటున నెలకు 1,667 కార్డులు జారీ చేశారు. ఈపీఎల్ ప్రారంభంతో లైసెన్సింగ్ ప్రక్రియను వ్యవస్థీకృతం చేయడం ద్వారా దశల వారీగా కార్డులు ముద్రించాల్సిన అవసరాన్ని తగ్గిస్తారు. తద్వారా కాగితం, ప్లాస్టిక్ వినియోగం తగ్గి పర్యావరణ సుస్థిరతపై సానుకూల ప్రభావం కలుగుతుంది.

డిజిటల్ ఆవిష్కరణలతో పాటు సమర్థవంతమైన కార్యకలాపాల ద్వారా భారత పౌర విమానయాన రంగ రూపురేఖలు మార్చేందుకు చేపడుతున్న కార్యక్రమాల గురించి మంత్రి వివరించారు. వీటిలో లైసెన్సింగ్ విధానాన్ని వ్యవస్థీకరించడానికి ఈజీసీఏ, డ్రోన్ల కోసం డిజిటల్ స్కై, ఎయిర్‌లైన్ కార్యకలాపాల కోసం ఎలక్ట్రానిక్ ఫ్లైట్ ఫోల్డర్ (ఈఎఫ్ఎఫ్) తదితర కీలకమైన కార్యక్రమాలు ఉన్నాయి.

పైలట్ల కోసం ఎలక్ట్రానిక్ పర్సనల్ లైసెన్స్ (ఈపీఎల్) ప్రక్రియను ప్రారంభించడం అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన నియమావళిని దేశంలో అమలు చేయడంలో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది విమానయాన కార్యకలాపాల్లో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంతో పాటు.. నకిలీలకు ఆస్కారం లేని లైసెన్సింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది.

యువతితో అక్రమ సంబంధం.. జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్కు దేహశుద్ధి

హైదరాబాద్ ఫిబ్రవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: యువతితో అక్రమ సంబంధం పెట్టుకున్న జిహెచ్ ఎంసి జాయింట్ కమిషనర్ జానకిరామ్ ను అతడి కుటుంబ సభ్యులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. తన కంటే 20 ఏళ్ల చిన్న వయసున్న అమ్మాయితో జానకిరామ్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. వారాసిగూడలో అక్రమ సంబంధం పెట్టుకున్న అమ్మాయితో జానకిరామ్ ఉంటున్నాడు. భర్త జానకిరామ్ గత కొన్ని రోజుల నుండి ఇంటికి రాక పోవడంతో, ఎక్కడికి వెళుతున్నాడని భార్య నిఘా పెట్టింది. ఇద్దరు కలిసి ఉండగా తన బంధువులతో కలిసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని భర్త, ప్రి యురాలికి దేహశుద్ధి చేశారు. ఆయన ఎక్కడ పనిచేసినా అక్కడ ఆఫీసులో ఉన్న అమ్మాయిలతో అక్రమ సంబం ధాలు పెట్టుకునేవాడని భార్య కళ్యాణి ఆరోపణలు చేసింది. వారాసిగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు.

సిటీ క్వెస్ట్: షేడ్స్ ఆఫ్ భారత్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:వేవ్స్ సిటీ క్వెస్ట్: షేడ్స్ ఆఫ్ భారత్ అనేది ఒక వినూత్న విద్యావిషయక ఆట. ఇది ఒక సరదా అయిన, ఆకర్షణీయమైన అనుభూతి మాధ్యమం ద్వారా భారతదేశ వస్త్రణాభివృద్ధిని చైతన్యవంతం చేస్తుంది. వస్త్రణ ప్రణాళికా రచన విషయంలో ప్రధానమంత్రి దృష్టికోణానికి అనుగుణంగా రూపొందించిన ఆట. దీనిని ఆడే వారికి.. నీతి ఆయోగ్ నిర్దేశించిన స్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎన్ డీ జీన్)ను గురించిన అవగాహనను అందిస్తుంది.

కార్డులతో ఆడే ఈ ఆటను సమాచార, ప్రసార శాఖ సహకారంతో ఈ–గేమింగ్ ఫెడరేషన్ (ఈజీఎఫ్) రూపొందించింది. ఈ ఆటలో స్వచ్ఛత, ఆరోగ్య సంరక్షణ, విద్య, మౌలిక సదుపాయాలు వంటి ప్రధాన అభివృద్ధి సూచికల ఆధారంగా భారతదేశ వ్యాప్తంగా 56 నగరాలను పోల్చి చూసేందుకు ఆటగాళ్లకు అవకాశం చిక్కుతుంది. నగర బలాల ప్రాతిపదికన స్కోర్ పాయింట్లను సంపాదించడానికి పోటీపడుతూ ఈ ఆటలో పాల్గొనేవారు నగరాల సవాళ్లతోపాటు నగరాల్లోని ప్రగతిని తెలిపే సమాచారం అందుబాటులోకి వస్తుంది. దీంతోపాటే చిన్నప్పుడు ఆడుకున్న ట్రంప్ కార్డు ఆటల జ్ఞాపకాలు కూడా మళ్లీ ఒకసారి గుర్తుకొస్తాయి. ఈ సంవత్సరం ఫిబ్రవరి 15 నాటికి సిటీక్వెస్ట్‌లో పాల్గొనడానికి 1,920 మంది ముందుకు వచ్చి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.

సిటీ క్వెస్ట్: షేడ్స్ ఆఫ్ భారత్ అనేది క్రియేట్ ఇన్ ఇండియా పోటీల్లో ఓ ముఖ్య భాగం. ఇది వరల్డ్ ఆడియో విజువల్, ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (డబ్ల్యూఏవీఈఎస్.. 'వేవ్స్)లోని ప్రధాన కార్యక్రమాల్లో ఒకటి. భారత మీడియా, వినోద (ఎం అండ్ ఈ) పరిశ్రమను కొత్త శిఖర స్థాయిలకు తీసుకుపోవడానికి రూపొందించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమమే వేవ్స్. ఈ సంవత్సరం మే నెల 1 నుంచి 4 మధ్య జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లోను, జియో వరల్డ్ గార్డెన్స్‌లోను వేవ్స్‌ను నిర్వహించనున్నారు.

వేవ్స్ శిఖరాగ్ర సదస్సు నాలుగు ప్రధాన స్తంభాలపైన ఆధారపడి ఉంది: అవ

ప్రైం మినిస్టర్ ఇంటర్న్‌షిప్ స్కీము (పీఎంఐఎస్) పైలట్ ఫేజ్ రెండో విడత ఆరంభం..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:ప్రైం మినిస్టర్ ఇంటర్న్‌షిప్ స్కీము (పీఎంఐఎస్) పైలట్ ఫేజ్ రెండో విడత ఆరంభమవడంతోనే దరఖాస్తులు పెట్టుకోవడానికి మళ్లీ అవకాశం లభిస్తోంది. ఒకటో దఫాలో 6 లక్షలకు మించి దరఖాస్తులు వచ్చాయి. రెండో దఫాలో దేశంలోని 730కు పైగా జిల్లాల్లో అగ్రగామి కంపెనీల్లో ఒక లక్ష కన్నా ఎక్కువ ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పించనున్నారు.

భారతీయ యువతకు వారు ఆచరణాత్మక అనుభవాన్ని సొంతం చేసుకోవడానికి, వృత్తినిపుణులతో అనుబంధాన్ని ఏర్పరచుకోవడానికి, తద్వారా వారు ఉపాధి సంబంధ అర్హతలను పెంపొందించుకోవడానికి వీలుగా ఇంటర్న్‌షిప్ అవకాశాల్ని చమురు, వాయువు, ఇంధనం, బ్యాంకింగ్-ఆర్థిక సేవలు, ప్రయాణం, ఆతిథ్యం, ఆటోమోటివ్, లోహాలు, గనుల తవ్వకం, తయారీ, పారిశ్రామిక రంగం, త్వరత్వరగా అమ్ముడయ్యే వినియోగ వస్తువులు (ఎఫ్ఎంసీజీ) రంగాలు సహా మరెన్నో రంగాలకు చెందిన 300 కన్నా ఎక్కువ అగ్రగామి కంపెనీలు ఇవ్వజూపాయి.

అర్హత కలిగిన యువతీయువకులు వారికి నచ్చిన జిల్లా, రాష్ట్రం, రంగం, ప్రాంతం .. వీటి ఆధారంగా ఇంటర్న్‌షిప్‌లను వెతుక్కోవచ్చు, ఎంపిక చేసుకోవచ్చు. అంతేకాక, వారు ప్రస్తుతం నివాసం ఉంటున్న చిరునామాను పేర్కొనడం ద్వారా అనుకూల యోగ్య పరిధికి లోపల ఇంటర్న్‌షిప్‌ను ఖరారు చేసుకోనూవచ్చు. రెండో రౌండులో, ప్రతి ఒక్క దరఖాస్తుదారు కూడా దరఖాస్తుల గడువు ముగిసే లోపల ఎక్కువలో ఎక్కువగా 3 ఇంటర్న్‌షిప్‌ల కోసం అర్జీ పెట్టుకోవచ్చు.

రెండో రౌండు కోసం, దేశమంతటా 70 కన్నా ఎక్కువ ఐఈసీ (ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గరిష్ఠ ఇంటర్న్‌షిప్‌ల అవకాశాలున్న జిల్లాల్లో కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఐటీఐలు, రోజ్‌గార్ మేళాలు వంటివి భాగంగా ఉన్నాయి. వాటిని ఈ ఇంటర్న్‌షిప్‌నకు అవసరమైన యోగ్యతల ఆధారంగా దీనిలో భాగం చేసుకున్నారు. దీనికి అదనంగా, అవకాశాలను ఒకేచోటులో అందించడం, యువతకు ఇప్పటికాలానికి తగినట్లుగా ఉండడం అనే ప్రమాణాల ఆధారంగా అనేక ప్లాట్‌ఫారాల ద్వారానూ, ప్రభావాన్ని ప్రసరించగల వ్యక్తుల (ఇన్‌ఫ్లుయెన్సర్స్) ద్వారానూ జాతీయ స్థాయిలో డిజిటల్ ప్రచార ఉద్యమాలను కూడా ప్రస్తుతం నిర్వహిస్తున్నారు.

భారత్‌లోని అగ్రగామి కంపెనీల్లో 12 నెలల పాటు పెయిడ్ ఇంటర్న్‌షిప్‌ను సమకూర్చే విధానంలో పీఎంఐఎస్‌ను కార్పొరేట్ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో రూపొందించారు. దేశ యువజనుల సామర్థ్యాలను వినియోగించుకోవాలనేదే దీని ఉద్దేశం.

ఈ పథకాన్ని 21 ఏళ్లు మొదలు 24 ఏళ్ల వయస్సు కలిగిన వారిని దృష్టిలో పెట్టుకొని రూపొందించారు. వారు ప్రస్తుతం ఏ పూర్తికాల విద్య సంబంధ కార్యక్రమంలో చేరి గాని, లేదా ఉపాధితో ముడిపడి గాని ఉండకూడదు. వారికి తమ కెరియర్‌ను మొదలుపెట్టేందుకు ఒక అద్వితీయ అవకాశాన్ని ఈ పథకం అందిస్తుంది.

ప్రతి ఒక్క ఇంటర్న్‌కు (అనుభవం సంపాదించుకోవడానికి ఒక సంస్థలోనో, కంపెనీలోనో స్వల్ప కాలం పాటు పనిచేసే వ్యక్తి) రూ. 5,000 నెలవారీ ఆర్థిక సహాయాన్ని అందిస్తారు. దీనికి తోడు, ఒకసారి ఆర్థిక సహాయంగా రూ. 6,000 కూడా ఇస్తారు. సంబంధిత శిక్షణ, కనీసం 6 నెలల పాటు వృత్తిరీత్యా అనుభవం.. ఈ రెండిటి కలబోతగా ప్రతి ఒక్క ఇంటర్న్‌షిప్ ఉంటుంది. దీనివల్ల, అభ్యర్థులు నేర్చుకోవడంతోపాటుగా వారి నైపుణ్యాలను వ్యావహారిక స్థితులలో సైతం ఉపయోగించ గలుగుతారు.

గుజరాత్‌లో నాలుగో హ్యూమన్ మెటాన్యూమో వైరస్(హెచ్ఎంపివి) కేసు నిర్ధారణ

అహమ్మదాబాద్ ఫిబ్రవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గుజరాత్‌లో నాలుగో హ్యూమన్ మెటాన్యూమో వైరస్(హెచ్ఎంపివి) కేసు నిర్ధారణ అయింది. అహ్మదాబాద్‌లోని ఓ తొమ్మిది నెలల బాలుడికి హెచ్ఎంపివి సోకినట్లు అధికారులు ఆదివారం వెల్లడించారు. ఈ వైరస్ కేసులన్ని వారం రోజుల్లోనే పెరిగాయి. జలుబు, దగ్గు కారణంగా ఆ పిల్లాడిని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జనవరి 6న చేర్పించారు. ఆ పిల్లాడు శ్వాస తీసుకోడానికి కూడా ఇబ్బంది పడుతున్నాడు. కాగా ఆ పిల్లాడు విదేశాలకు పయనించిన దాఖలాలు లేవని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు. ఇదిలావుండగా సబర్‌కాంత జిల్లాలో ఎనిమేదేళ్ల బాలుడికి కూడా శుక్రవారం ఈ వైరస్ సోకినట్లు వెల్లడయింది. అహ్మదాబాద్‌లో రెండు రోజుల క్రితం ఓ 80 ఏళ్ల వృద్ధుడికి పరీక్షలు నిర్వహించగా వైరల్ ఇన్‌ఫెక్షన్ పాజిటివ్ అని తేలింది. ఆ వృద్ధుడు ఆస్తమా వ్యాధితో బాధపడుతున్నాడు. కాగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అతడికి చికిత్స అందిస్తున్నారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే గుజరాత్‌లో తొలి సాంక్రమిక కేసు జనవరి 6న వెలుగు చూసింది. రాజస్థాన్‌కు చెందిన ఓ రెండు నెలల బాలుడికి హెచ్ఎంపివి సోకినట్లు వెల్లడయింది. ఈ వైరల్ వ్యాధి లక్షణాలు ఏమిటంటే జ్వరం, ముక్కు దిబ్బడ, ముక్కు కారడం, దగ్గు వంటివి ఉంటాయి. అహ్మదాబాద్‌లోని ఆసుపత్రిలో ఆ బాలుడికి చికిత్స అందించాక డిశ్చార్జ్ చేశారు. ఇక హెచ్ఎంపివి వ్యాధి వివరాల్లోకి వెలితే? దీనిని 2001లో గుర్తించారు. ఇది పారామిక్సోవిరిడే కుటుంబానికి చెందింది. ఇది శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్‌కు సంబంధించింది. ఇది దగ్గు లేదా తుమ్ముల నుంచి వచ్చే శ్వాసకోశ బిందువుల ద్వారా, అలాగే కలుషితమైన ఉపరితలాలను తాకడం లేదా వ్యాధి సోకిన వ్యక్తులతో ప్రత్యక్ష సంబంధంలోకి రావడం ద్వారా వ్యాపిస్తుంది.

ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయలు, భక్త కనక దశజయంతి వేడుకలు

- టీజీ వెంకటేష్ చేతులు మీదుగా డాక్టర్ నాగేష్ కురువకు జాతీయ పురస్కారం ప్రదానం

కర్నూలు ఫిబ్రవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కర్నూలు జిల్లా పరిషత్ లో ఎంపీపీ హలో జాతీయ స్థాయిలో శ్రీ కృష్ణ దేవరాయలు 555 జయంతి మరియు భక్త కనక దశ 535 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ చేతులు మీదుగా కళ సంస్కృతి సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ నాగేష్ కురువ శ్రీకృష్ణ దేవరాయలు జయంతి మరియు భక్త కనకదాసు జయంతి ఇద్దరి కలిపి కలిపి జాతీయ పురస్కారం 2025 అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా నాగేష్ కురువను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగేష్ కురువ మాట్లాడుతూ త్వరలో తెలంగాణలో హైదరాబాదు ఎన్టీ రామారావు కళా సంస్కృతి భవనంలో బి ఎన్ డి ఎస్ ఆర్ కే ఎల్ కళా సంస్కృతి సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ నాగేష్ కురవ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉన్న అన్ని కలలు ప్రోత్సహించి త్వరలో అవార్డు జాతీయ పురస్కారం అవార్డు త్వరలో డేటు ప్రకటిస్తామని తెలిపారు.

శ్రీకృష్ణదేవరాయలు జయంతి మరియు భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో మాజీ డిప్యూటీ తాసిల్దార్ సైదు రోషన్ వల్లి గారు సోషల్ సర్వీస్ ఉమెన్ రైట్స్ ప్రొడక్షన్ ఆఫ్ పీపుల్ నేషనల్ వైర్ పర్సన్ డాక్టర్ యు జ్ఞానవతి, తెలంగాణ గవర్నమెంట్ టీచర్. కురుమ వెంకటేష్, సినిమా యాక్టర్ తెలంగాణ మేడిశెట్టి వెంకటేష్,మహారాష్ట్ర దీక్షిత్ గాన గంధర్వుడు. టీవీ సీరియల్ నటి అని వర్షా రెడ్డి. సినిమా ఆర్టిస్ట్ శ్రీనివాసులు, మధ్యప్రదేశ్ కళాకారులు సినిమా డైరెక్టర్ సత్యనారాయణ, కర్ణాటక రాష్ట్రం సోషల్ ఆక్టివ్ అనంతశర్మ, కర్నూలు నగరం కర్నూలు జిల్లా గవర్నమెంట్ టీచర్ సోషల్ సర్వీస్ కురువ కృష్ణ , ఆర్ఎంపీ డాక్టర్ డియర్ సినిమా ఆర్టిస్ట్ చంద్ర , ఉత్తర ప్రదేశ్ ఆర్ఎంపీ డాక్టర్ సోషల్ సర్వీస్. షార్ట్ ఫిలిం డైరెక్టర్ సందీప్ శ్రీనివాసులు, సినిమా యాక్టర్ హీరో లాల్ గారు సినిమా ఆర్టిస్టు రాధా గారు డ్రామా ఆర్టిస్ట్ గవర్నమెంట్ టీచర్ నిర్మల్ గారు సత్యవతి, డ్రాయింగ్ ఆర్టిస్ట్ సోషల్ సర్వీస్ రాఘవేంద్ర చారి. సినిమా ఆర్టిస్ట్ కే.ఆర్.పి రాజు, సినిమా ఆర్టిస్టు కె ఆర్ పి హాని వర్ధ రెడ్డి , హ్యూమన్ రైట్స్ చంద్రకళ.. ఎండి ఇర్ఫాన్ , సినిమా ఆర్టిస్ట్ సోషల్ సర్వీస్ సినిమా ఆర్టిస్ట్ కాస్ట్ డిజైనర్ సలీం భాష , సినిమా గాయకుడు కైరుప్పల షఫీ ఉల్లా లతో పాటు 100 మందికి జాతీయ స్థాయిలో అవార్డు ప్రధానం చేయడం జరిగినది.

వేవ్స్ కామిక్స్ క్రియేటర్ ఛాంపియన్‌షిప్: ఫైనలిస్టులను ఎంపిక చేయనున్న ఐదుగురు సభ్యుల జ్యూరీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:ప్రస్తుతం కొనసాగుతున్న కామిక్స్ క్రియేటర్ ఛాంపియన్ షిప్ సెమీఫైనల్ విజేతలను ఎంపిక చేసేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన జ్యూరీని ఏర్పాటు చేశారు. ముంబయిలో మే 1 నుంచి 4 వరకు జరగనున్న వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సదస్సు (వేవ్స్)లో భాగంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.

వేవ్స్ కామిక్స్ క్రియేటర్ ఛాంపియన్షిప్‌ను ఇండియన్ కామిక్స్ అసోసియేషన్ (ఐసీఏ), సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ (ఎంఐబీ), భారత ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఈ పోటీలు జరుగుతున్నాయి.

ఈ పోటీల్లో సెమీఫైనల్స్‌కు అర్హత సాధించినవారిని ఇప్పటికే ప్రకటించారు. భారతీయ కామిక్స్ రంగాన్ని తీర్చిదిద్దిన దిగ్గజాలతో జ్యూరీ ప్యానెల్‌ను ఎంపిక చేశారు. వారు సెమీ ఫైనల్‌కు చేరుకున్న ఎంట్రీలను పరిశీలించి తుది పోటీల్లో పాల్గొనేవారిని ఎంపిక చేస్తారు. తుదిపోటీలకు ఎంపికైన 10 మంది ఫైనలిస్టులు ముంబయిలో జరిగే వేవ్స్ సదస్సులో పాల్గొంటారు.

జ్యూరీ సభ్యుల అనుభవం, కామిక్స్ పట్ల వారికున్న మక్కువ ద్వారా ఈ ఛాంపియన్ షిప్ భారతీయ కామిక్స్‌లో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందని ఐసీఏ అధ్యక్షుడు అజితేష్ శర్మ పేర్కొన్నారు. "ఇలాంటి విశిష్ట జ్యూరీ సభ్యులు మా ప్యానెల్లో ఉండటం మాకు గౌరవప్రదం" అని ఆయన అన్నారు.

జ్యూరీ సభ్యులు

దిలీప్ కదమ్, విస్తృత అనుభవవం ఉన్న ప్రఖ్యాత కామిక్ కళాకారుడు, చిత్రకారుడు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆయన కెరీర్లో పలు ప్రముఖ ప్రచురణ కర్తలతో కలసి పనిచేశారు. భోకల్‌తో సహా భారతీయులకు చేరువైన కామిక్ పాత్రలను ఆయన సృష్టించారు. తన అనుభవాన్ని ప్యానెల్‌కు జోడించారు.

నిఖిల్ ప్రాణ్, ఈయన ప్రఖ్యాత కార్టూనిస్ట్ ప్రాణ్ కుమార్ శర్మ కుమారుడు, ప్రసిద్ధ కామిక్ పాత్రల సృష్టికర్త.

ఈయన ప్యానెల్‌కు ప్రత్యేక దృక్పథాన్ని జోడించారు. ఆయన తండ్రి సృష్టించిన చాచా చౌధరి, సాబు వంటి పాత్రలనుంచి స్ఫూర్తి పొందారు. తాను సైతం స్వయంగా వినూత్నతతో కథలు చెబుతూ తండ్రి వారసత్వాన్ని కొనసాగించారు.

జైజిల్ హోమవజీర్, యానిమేషన్ నిపుణుడు, భారత్‌లో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న మొట్టమొదటి వెబ్ - మాంగా 'ది బీస్ట్ లీజిన్' సృష్టికర్త. ఈ వెబ్ మాంగాకు ఇటీవలే యాన్ అవార్డు దక్కింది.

ఈ పోటీలకు కొత్తవైన, వినూత్నమైన విధానాలను ఆయన తీసుకొస్తున్నారు.

సంజయ్ గుప్తా, రాజ్ కామిక్స్ వ్యవస్థాపకుడు. దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన సూపర్ హీరోలు నాగరాజ్, డోగా, భోకల్, భేరియాతో సహా ఇతర పాత్రలను సృష్టించారు. పరిశ్రమలోని ధోరణలు, డిమాండ్లపై విలువైన సూచనలు ఇస్తారు.

ప్రీతి వ్యాస్, అమర్ చిత్ర కథ సంస్థకు అధ్యక్షురాలు, సీఈవో. కంటెంట్‌కు సంబంధించి తనకున్న విస్తృతమైన జ్ఞానం, అనుభవాలను ప్యానెల్‌కు జోడిస్తారు. పౌరాణికాల నుంచి చిత్ర కథల పుస్తకాలు, ఆరంభ అధ్యాయాల వరకు వివిధ రకాల శైలులపై ఆమె పనిచేశారు.

వేవ్స్ కామిక్స్ క్రియేటర్ ఛాంపియన్‌షిప్

భారత్‌లో తర్వాతి తరం కామిక్ పాత్రల సృష్టికర్తలను గుర్తించి, ప్రోత్సహించే ఉద్దేశంతో వేవ్స్ కామిక్స్ క్రియేటర్ ఛాంపియన్ షిప్‌ను ఐసీఏ 2024లో ప్రారంభించింది. దీనికి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సహకారం అందిస్తోంది. కథను చెప్పడంలో వినూత్నత, సృజనాత్మకత, స్ఫూర్తిని ప్రోత్సహించడం ద్వారా భారతీయ కామిక్స్ రంగంలో నూతన శకానికి నాంది పలకడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.

వేవ్స్ 2025 గురించి

వేవ్స్ 2025 అంతర్జాతీయ సదస్సు మే 1 నుంచి 4 వరకు ముంబయిలోని జియో కన్వెన్షన్ సెంటర్లో జరుగుతుంది. మీడియా, వినోదం, సాంకేతిక రంగాల్లో ఆవిష్కరణలు, సృజనాత్మకత, సహకారాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యం. యానిమేషన్, గేమింగ్, విజువల్ ఎఫెక్ట్స్, ఎక్స్ఆర్ (ఎక్సెంటెండెడ్ రియాల్టీ)ల్లో నూతన అవకాశాలను అన్వేషిస్తూనే, సృష్టికర్తలు, పరిశ్రమకు చెందిన దిగ్గజాలు, పెట్టుబడిదారులను ఒక్క చోట చేరుస్తుంది. ఏవీజీసీ-ఎక్స్ఆర్ రంగంలో భారత్‌ను అంతర్జాతీయ శక్తిగా మార్చే లక్ష్యంతో నైపుణ్యాభివృద్ధిని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, ఇతరదేశాలతో సహకారాలను వేవ్స్ ప్రోత్సహిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ, మధ్యప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్రకు టమోటాల ఎగుమతి

అమరావతి ఫిబ్రవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్ టమోటాను తెలంగాణ, మధ్యప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్రకు పంపిస్తామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ టమోటా రైతులను ఆదుకునేందుకు కలెక్టర్లు, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులతో ఎపి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతుల దగ్గర కిలో రూ. 8కి కొని రైతు బజార్లకు పంపాలని అన్నారు. ఇవాళ వెయ్యి క్వింటాళ్ల టమోటా సేకరించి నగరాలకు పంపామని తెలియజేశా రు. ఎఐఎస్, నాఫెడ్, ఎన్ సిసిఎఫ్ ద్వారా రైతులను ఆదుకోవాలని అచ్చెన్నాయుడు కోరారు. పొరుగు రాష్ట్రాలకు పంపడం ద్వారా రూ. 15 వరకు ధర వస్తుందని చెప్పారు. టమోటాలను ప్రాసెసింగ్ యూనిట్లకు పంపుతున్నామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

విప్లవ పార్టీ నిర్మాణానికి కృషి చేయండి

-పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్

-ఇకమీదట పార్టీ అనుభంద ప్రజా సంఘాలు పాత పేర్లతోనే కొనసాగించాలని తీర్మానం.

-ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని ఎత్తిపట్టాలని పిలుపు.

సూర్యాపేట ఫిబ్రవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్); విప్లవం విందు బోజనం కాదని, అది ఎన్నో కష్ట నష్టాల గుండా కొనసాగే పోరాటం అని, అలాంటి పోరాటానికి బలమైన విప్లవ సిద్ధాంతంపై ఆదారపడిన విప్లవ పార్టీ నిర్మాణ అవసరాన్ని గుర్తించి, తీవ్రంగా శ్రమించాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

శుక్రవారం పార్టీ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ అధ్యక్షతన సూర్యాపేటలో పార్టీ ముఖ్యుల సమావేశం జరిగింది. సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన, సిపిఐ(ఎం.ఎల్) రాంచంద్రన్, సిపిఐ(ఎం.ఎల్) క్రాంతి మూడు విప్లవ సంస్థలు సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీగా ఐక్యమై డిసెంబర్-31, 2024 నాటికి సంవత్సరం పూర్తయిందని ప్రభాకర్ వెల్లడించారు. వ్యక్తిగత రాజకీయ అవకాశవాదులను, పదవి వ్యామోహో పరులను పార్టీ నుండి తొలగించడం వలన నేడు చంద్రపుల్లారెడ్డి పార్టీ బలమైన పార్టీగా నిలిచిందని పేర్కొన్నారు. పార్టీ, ప్రజాసంఘాల అభివృద్ధిలో ప్రతి పార్టీ సభ్యుడు కష్ట పడుతున్నాడని వెల్లడించారు. ఐక్యతలో భాగంగా సంవత్సరం కిందట పార్టీ ప్రజా సంఘాలకు ముందు ''భారత'' అని నిర్ణయించామని, మేదావులు, సానుభూతి పరుల సూచనల మేరకు ఇకమీదట ప్రజా సంఘాల ముందు భారత అనే పదాన్ని తొలగించి, పాత పేర్లతోనే ప్రజాసంఘాలను కొనసాగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఏదైన సరే ఆచరణ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. అందులో భాగమే ఈ మార్పు అని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ, అమిత్ షాల బీజేపీ ప్రభుత్వం ఆదివాసి ప్రజలపై కక్ష గట్టి, మావోయిస్టుల పేరుతో అంతిమ యుద్ధాన్ని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతిమ యుద్ధం ప్రజలదే కానీ, నరేంద్రమోదీ, అమిత్ షాలది కాదని ఎండగట్టారు. ఇలాంటి క్రమంలో అడవిలో ఉన్న అపారమైన నిది, నిక్షేపాలను బడా కార్పొరేట్ సంస్థల పెద్దలైన ఆదానీ, అంబానీలకు దోచిపెట్టే కుట్రలో భాగమే ఆదివాసులను, మావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో వందలాదిమందిని కాల్చి చంపుతున్నదని అన్నారు. 2026, జూన్ లోపల మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని మతతత్వ కాషాయ ప్రభుత్వం కలలు గంటుకున్నదని, ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం ఉన్నంత కాలం నగ్లల్ బరి పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయనే విషయాన్ని నరేంద్రమోదీ, అమిత్ షాలు గుర్తించాలని కోరారు. ఇప్పటికైన ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలకు తెరలేపాలని డిమాండ్ చేశారు. 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం మార్చి-8ని, ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఎత్తిపట్టాలని మల్లెపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు.

ఈపై కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పీఓడబ్ల్యూ(విముక్తి) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, తెలంగాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం రికార్డులు బద్దలుకొట్టిన 'బుజ్జగింపు' రాజకీయం

-బిజెపి అధికార ప్రతినిధి & తెలంగాణ మీడియా ఇంచార్జ్ ఎన్ వి సుభాష్

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అపూర్వమైన "బుజ్జగింపు" చర్యలుగా అభివర్ణించినందుకు రాష్ట్ర బిజెపి ఈరోజు తీవ్ర విమర్శలు చేసింది. లేబర్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ ఇటీవల జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి మరియు మీడియా ఇన్‌చార్జి తీవ్రంగా పదజాలంతో కూడిన ప్రకటనలో ఖండించారు. ప్రభుత్వ ఉత్తర్వు, దుకాణాలు మరియు స్థాపనల చట్టం ప్రకారం రంజాన్ ఉత్సవాల అంతటా-మార్చి 2 నుండి మార్చి 31 వరకు-24 గంటలు తెరిచి ఉంచడానికి వ్యాపార గృహాలను అనుమతిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బుజ్జగింపు రాజకీయాలు ఏ మేరకు చొరబడ్డాయో ఈ నిర్ణయం స్పష్టంగా తెలియజేస్తోందని అధికార ప్రతినిధి పేర్కొన్నారు.నిన్న, మైనారిటీ ముస్లిం కమ్యూనిటీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగులను వారి ఉపవాసాన్ని విరమించుకోవడానికి ఒక గంట ముందుగానే బయలుదేరడానికి ఒక మినహాయింపు ఇవ్వబడింది మరియు నేడు, వ్యాపార సంస్థలు 24/7 కార్యాచరణ మినహాయింపును పొందుతున్నట్లు మేము చూస్తున్నాము.''ఇలాంటి మినహాయింపులు గతంలో హైదరాబాద్ పాతబస్తీకి మాత్రమే పరిమితమైనప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి చర్యలను విస్తరించాలనే నిర్ణయం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ప్రతినిధి ఉద్ఘాటించారు. "ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాలలో సహేతుకమైన వసతికి మా పార్టీ మద్దతు ఇస్తుండగా, వివిధ జనాభా సమ్మేళనాలు ఉన్న ప్రాంతాలకు ఈ మినహాయింపులను విస్తరించడం పూర్తిగా అభ్యంతరకరం" అని ఆయన అన్నారు.ఈ విధానాన్ని పూర్తిగా అమలు చేయడం వల్ల లా అండ్ ఆర్డర్ సవాళ్లకు దారి తీయవచ్చని, ముఖ్యంగా కొద్దిమంది మైనారిటీ ముస్లింలు మాత్రమే నివసించే హిందూ ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో అతను మరింతగా హెచ్చరించాడు. "ఇటువంటి చర్యలు అర్ధరాత్రి సమయంలో కొంతమంది దుర్మార్గుల ద్వారా అంతరాయం కలిగించే ప్రవర్తనను ప్రోత్సహిస్తాయి, మా చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలపై అనవసరమైన భారాన్ని మోపవచ్చు" అని ప్రతినిధి తెలిపారు.అన్ని వర్గాల ప్రయోజనాలను పరిరక్షించడానికి మరియు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఒక వర్గానికి వ్యతిరేకంగా వర్గానికి ప్రాధాన్యత ఇవ్వని సమాన విధానాలను సమర్థించడానికి బిజెపి కట్టుబడి ఉంది. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా న్యాయం, సామరస్యాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని పార్టీ కోరుతోంది

ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు, ఛీ కొడుతున్నారు

-మంత్రి కొల్లు రవీంద్ర సంచలన ఆరోపణలు

అమరావతి ఫిబ్రవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తన తప్పులను ప్రశ్నిస్తామనే వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అసెంబ్లీకి రావడం లేదని మంత్రి కొల్లు రవీంద్ర సంచలన ఆరోపణలు చేశారు. ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరని, ఛీ కొడుతున్నారని విమర్శించారు. గుడివాడ టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ? కిడ్నాప్ చేస్తే కేసులు పెట్టక ఏం చేస్తారని ప్రశ్నించారు. ప్రజలు రోడ్డు మీద నిలబెట్టినా?జగన్ ప్రవర్తనలో మార్పు లేదని మండిపడ్డారు.

వలసలు వెళ్లకుండా పనులు కల్పించండి.. కలెక్టర్ రంజిత్ భాషా

కర్నూలు, ఫిబ్రవరి 21: వలసలు వెళ్లకుండా ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని, పనులు కల్పించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఉదయం ఉపాధి హామీ పథకం అమలు, హౌసింగ్ అంశాలపై ఏపీడీ లు, ఎంపీడీఓలు, ఏపీవో లు, హౌసింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పనుల కోసం కూలీలు వలస వెళ్లకుండా ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లు, సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించకపోతే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఒక వైపు వలసలు వెళుతుంటే జాతరలు, ఉత్సవాలు అని కారణాలు వెతుక్కుంటే అంగీకరించనని కలెక్టర్ హెచ్చరించారు. రోజుకు లక్ష మందికి పనులు కల్పించే లక్ష్యంతో పని చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

పనులు కల్పించడంలో సి.బెలగల్, వెల్దుర్తి, పత్తికొండ, ఎమ్మిగనూరు, దేవనకొండ, ఆదోని, తుగ్గలి, పెద్దకడబూరు, నందవరం, ఓర్వకల్లు, కౌతాళం, కోడుమూరు మండలాలు వెనుకబడ్డాయన్నారు. సంబంధిత మండలాల ఎంపిడిఓలు, ఏపివోలతో మాట్లాడుతూ.. ఫ

పురుడు పోసుకున్నతెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్

-భవిషత్ కార్యాకరణ కు హెడ్ హక్ కమిటీ ఎన్నిక

హైదరాబాద్ ఫిబ్రవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణా లో బిసి జర్నలిస్ట్ ల ఐక్యతకు పునాదులు పడ్డాయి . తాజాగా తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ పురుడు పోసుకుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లో బిసి జర్నలిస్ట్ ల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా పలు అంశాలపై కూలంకషంగా చర్చించారు. బవిషత్ కార్యాకరణ కు హెడ్ హక్ కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ సలహా దారులుగా సినీయర్ జర్నలిస్టులు అంబటి సురేందర్ రాజు, కే వేణుగోపాల్,కైలాష్,కార్యనిర్వాహక అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్,ప్రసిడెంట్ గా నీలం వెంకన్న, వైస్ ప్రసిడెంటగా ఇంద్రశేన్, ప్రధాన కార్యదర్శిగా బద్దోళ శ్రీధర్ యాదవ్, కో ఆర్డినేటర్లు దొమ్మాట వెంకన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మహేశని లక్ష్మయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యల మీద అనేక చర్చలు ప్రస్థావించారు. ముఖ్యంగా మండల్, జిల్లా స్థాయిలో ఫోరం బలోపేతానికి కృషి చేయాలనీ,తీర్మానం చేశారు.

రైతుల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి

-ముఖ్యమంత్రి చంద్రబాబుపై మండిపడ్డ వైసిపి నేత జగన్ మోహన్ రెడ్డి

అమరావతి ఫిబ్రవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రైతుల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసిపి నేత జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు తీరుపై వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడారు. తమ లేఖలోనే మిర్చి గరిష్ట ధర రూ. 27 వేలు పలికిందని చెప్పారు. నాడు పెట్టుబడి ఖర్చులకు రూ. లక్ష.. నేడు లక్షన్నర అని విమర్శించారు. ధరలు పడిపోవడంతో ప్రతి రైతు రూ. లక్షకు పైగా నష్టం జరుగుతుందని తెలియజేశారు. రైతుల కోసం కొత్త మద్దతు ధరలు ఎందుకు ప్రకటించలేదని జగన్ ప్రశ్నించారు. పత్తి, పెసర, మినుము, కంది, టమోటా, మిర్చి, ధాన్యం సహా పలు పంటలకు మద్దతు ధర రావడం లేదని దుయ్యబట్టారు.రాష్ట్ర ప్రభుత్వమే ఎందుకు కొనుగోలు చేయడం లేదని, మీ చేతిలో ఉన్న మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయకుండా? కేంద్రానికి లేఖలు రాయడంపై రైతులను మోసం చేయడం కాదా?అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంపై ఆధారపడకుండా మార్క్ ఫెడ్ ద్వారా మిర్చిని కొనాలని చెప్పారు. తాను మిర్చి రైతులను కలుసుకుంటే ఎన్నికల కోడ్ అడ్డు వచ్చిందా?నని అన్నారు. రైతులకు బాసటగా వెళ్లినందుకు మాపై కేసులు పెడతారా? నని ఫిబ్రవరి 15న మీ మ్యూజికల్ నైట్ కోడ్ అడ్డం రాలేదా?నని వైఎన్ జగన్ దుయ్యబట్టారు. అన్యాయంగా తమపై కేసులు ఎలా పెడుతారని, ఇది అప్రజాస్వామికం కాదా? అని ప్రశ్నించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో పలానా వారికి ఓటు వేయమని కూడా చెప్పలేదన్నారు. తాము ఎన్నికల్లో పోటీ చేయడం లేదని స్పష్టం చేశారు.

ఏఐ అవతార్ క్రియేటర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:డిజిటల్ వ్యవస్థ రూపురేఖలను మారుస్తూ... వర్చువల్ ప్రదేశాల్లో మనుషుల్లాగే ప్రవర్తిస్తూ, వ్యక్తిగత అభిరుచులకు తగినట్టుగా, ప్రతిస్పందించే, ఏఐ ఆధారిత డిజిటల్ రూపాలను ఏఐ అవతార్లు ప్రదర్శిస్తున్నాయి. ఈ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ మార్కెటింగ్, కంటెంట్ రచన, వినోద రంగాలో ఏఐ అవతార్లు శక్తిమంతమైన సాధనాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, అవతార్ మెటా ల్యాబ్స్ సంయుక్తంగా ఏఐ అవతార్ క్రియేటర్ ఛాలెంజ్ నిర్వహిస్తున్నాయి. ఏఐ అవతార్ల రూపకల్పనలో ఉన్న అనంతమైన అవకాశాలను అన్వేషించ డానికి ఆవిష్కర్తలను ఆహ్వానిస్తున్నారు. ఇప్పటి వరకు 1,251 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వారిలో 102 మంది విదేశీయులు ఉన్నారు.

క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ సీజన్ 1లో భాగంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. వేవ్స్ (వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్)లో రెండో ప్రధానాంశమైన ఏవీజీసీ-ఎక్స్ఆర్ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, అధునాతన సాంకేతికతలైన ఆగ్మెంటెడ్ రియాల్టీ, వర్చువల్ రియాల్టీ, మెటావర్స్) విభాగంలో అవతార్ క్రియేటర్ ఛాలెంజ్ పోటీలు జరుగుతున్నాయి. ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్, జియో వరల్డ్ గార్డెన్స్ లో మే 1-4 వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది.

భారత్‌లో మీడియా, వినోదం (ఎం అండ్ ఈ) పరిశ్రమను నూతన విజయ శిఖరాలకు చేర్చడమే వేవ్స్ లక్ష్యం. ప్రధానంగా వేవ్స్ నాలుగు అంశాలపై దృష్టి సారించింది: బ్రాడ్‌కాస్టింగ్ అండ్ ఇన్ఫోటైన్మెంట్, ఏవీజీసీ-ఎక్స్ఆర్ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్టెండెడ్ రియాల్టీ), డిజిటల్ మీడియా ఆవిష్కరణలు, సినిమా లు. ఆగ్మెంటెడ్ రియాల్టీ, వర్చువల్ రియాల్టీ, మెటావర్స్ లాంటి అత్యాధునిక టెక్నాలజీలను స్వీకరించిన ఏవీజీసీ-ఎక్స్ఆర్ విభాగంలో ఏఐ అవతార్ క్రియేటర్ ఛాలెంజ్ నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనాలని భావిస్తున్న వారు అవతార్ మెటా ల్యాబ్స్ వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవాలి. వెబ్సైట్లోని 'రిజిస్టర్ ఇంట్రెస్ట్' అనే బటన్ క్లిక్ చేసి మీ పేరు, సంప్రదించాల్సిన సమాచారం, మీ ఏఐ అవతార్ ఇతివృత్తం, మీరు నివసిస్తున్న ప్రదేశం సహా ఇతర వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసే ముందు అన్ని ముఖ్యమైన షరతులు, నిబంధనలను చదవండి. దరఖాస్తులు సమర్పించడా నికి చివరి తేదీ ఫిబ్రవరి 28.

నిపుణులతో కూడిన ప్యానెల్ ఏఐ అవతార్ క్రియేటర్ ఛాలెంజ్‌కు వచ్చిన దరఖాస్తులను కొన్ని ప్రమాణాల ఆధారంగా మూల్యాం కనం చేస్తారు. ముఖ్యంగా మూడు అంశాలపై వారు దృష్టి సారిస్తారు. అవి తెలివి, సాంకేతికత, ఉద్దేశం.

మూడు కేటగిరీల్లోనూ ప్రతి ఎంట్రీకి పాయింట్ల విధానంలో మార్కులు ఇస్తారు. వాటి ఆధారంగా మొత్తం స్కోరు ఇస్తారు.

పోటీలకు వచ్చిన సమర్పణల నుంచి తుది జాబితాలో 10 దరఖాస్తులకు చోటు కల్పిస్తారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారిని వేవ్స్ 2025 సమ్మేళనంలో పరిశ్రమకు చెందిన దిగ్గజాల ముందు తాము రూపొందించిన ఏఐ అవతార్లను ప్రదర్శించేందుకు ఆహ్వానిస్తారు. విజేతగా నిలిచిన వారికి రూ. 1,00,000 నగదు బహుమతి అందుతుంది. మొదటి పది స్థానాల్లో నిలిచినవారికి ఈ పోటీల్లో పాల్గొన్నట్లుగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నుంచి ధ్రువీకరణ పత్రం లభిస్తుంది.

అరుణాచల్ ప్రదేశ్ గొప్ప సంప్రదాయాలకు మరియు ప్రకృతితో లోతైన అనుబంధానికి ప్రసిద్ధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:అరు ణాచల్ ప్రదేశ్ ప్రజలకు వారి రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్ దాని గొప్ప సంప్రదాయాలకు మరియు ప్రకృతితో లోతైన అనుబంధానికి ప్రసిద్ధి అని కూడా శ్రీ మోదీ అన్నారు. అరుణాచల్ ప్రదేశ్ అభివృద్ధి చెందుతూనే ఉండాలని, రాబోయే సంవత్సరాల్లో దాని పురోగతి మరియు సామరస్య ప్రయాణం కొనసాగాలని శ్రీ మోదీ ఆకాంక్షించారు.

"అరుణాచల్ ప్రదేశ్ ప్రజలకు వారి రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు! ఈ రాష్ట్రం దాని గొప్ప సంప్రదాయాలు మరియు ప్రకృతితో లోతైన అనుబంధానికి ప్రసిద్ధి చెందింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కష్టపడి పనిచేసే మరియు చైతన్యవంతమైన ప్రజలు భారతదేశ వృద్ధికి విపరీతమైన సహకారం అందిస్తూనే ఉన్నారు, అదే సమయంలో వారి శక్తివంతమైన గిరిజన వారసత్వం మరియు ఉత్కంఠభరితమైన జీవవైవిధ్యం రాష్ట్రాన్ని నిజంగా ప్రత్యేకం చేస్తాయి. అరుణాచల్ ప్రదేశ్ అభివృద్ధి చెందుతూనే ఉండనివ్వండి మరియు రాబోయే సంవత్సరాల్లో దాని పురోగతి మరియు సామరస్య ప్రయాణం కొనసాగుతుంది.

రైల్వే ఆస్తులను ధ్వంసం చేసే, గూండాయిజానికి పాల్పడే అన్ని కేసుల్లోనూ దుండగులపై కఠిన చర్యలు తీసుకొంటున్న భారతీయ రైల్వేలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:మధుబని రైల్వే స్టేషన్లో ఈ నెల 10న కొందరు పట్ట పగ్గాల్లేని ప్రయాణికులు స్వతంత్రతా సేనాని ఎక్స్‌ప్రెస్ రైలు (సంఖ్య 12561)కు చెందిన ఏసీ రైలు పెట్టెల గాజు కిటికీల్లో 73 గాజు కిటికీలను దెబ్బతీశారు. ఇది రైలు ప్రయాణికుల్లో భయాన్ని రేకెత్తించి, అస్తవ్యస్తతకు దారితీసింది. మధుబనిలో ఆర్‌పీఎఫ్ (రైల్వే పోలీస్ దళం) పోస్ట్ గాని, లేదా జీఆర్‌పీ (ప్రభుత్వ రైల్వే పోలీసు) పోస్ట్ గాని లేకపోవడంతో దుండగులు పేట్రేగిపోయారు. రైల్వే ఆస్తిని విధ్వంసం చేసిన తరువాత వారు అక్కడ నుంచి పరారయ్యారు.

ఈ దుశ్చర్యపై తూర్పు మధ్య రైల్వే పరిధిలోని ఆర్‌పీఎఫ్ స్పందించింది. దర్భంగా ఆర్‌పీఎఫ్ పోస్ట్‌లో నేరం సంఖ్య 168/2025 ను దృష్టిలో పెట్టుకొని రైల్వే చట్టం లోని సెక్షన్ 145(బి)తోపాటు 146, 153 ఉ 174(ఎ) సెక్షన్ల కింద ఒక కేసును నమోదు చేయడంతోపాటు సత్వర దర్యాప్తును కూడా చేపట్టింది. తప్పు చేసిన వ్యక్తులను గుర్తించి వారికి శిక్షపడేటట్టు చూడడానికి ఆర్‌పీఎఫ్‌లో ఓ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

ప్రత్యేక బృందం విచారణను నిర్వహించి, వివిధ వర్గాల నుంచి సమాచారాన్ని సేకరించడంతోపాటు సాంకేతిక రుజువులను కూడా పరిశీలించి ఈ ఘటనలో ఒక యువకుడు భాగం పంచుకొన్నట్టు తేల్చింది. అంతేకాక అతడిని గుర్తించి, అరెస్టు చేశారు. ఘటనతో తన ప్రమేయం ఉందని అతడు ఒప్పుకొన్నాడు. జరిగినదానికి అతడు తన పశ్చాత్తాపాన్ని కూడా వ్యక్తం చేశాడు. ఇదే తరహా చెడ్డపనులకు ఒడిగట్టిన ఇతర ఘటనల్లో పాల్గొన్న మరికొందరిని పసిగట్టి, వారిని నిర్బంధించేందుకు ఈ కేసులో విచారణను చురుకుగా కొనసాగిస్తున్నారు. రైల్వే ఆస్తిని ధ్వంసం చేసే, నష్టపరిచే చర్యలకు పాల్పడ్డ దుండగులపై తీవ్ర చర్య తీసుకోవాలని ఆర్‌పీఎఫ్ గట్టి పట్టు పట్టింది.

రైల్వే ఆస్తులు జాతీయ ఆస్తులు. రైల్వే ఆస్తులకు నష్టాన్ని కలగజేసే ఏ చర్య అయినా చట్టవిరుద్ధం. ప్రయాణికులకు సురక్షను కల్పించడానికి, వారి భద్రతకు పూచీపడడానికి, రైల్వే మౌలిక సదుపాయాలను పరిరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం, జీఆర్‌పీలతో ఆర్‌పీఎఫ్ సమన్వయాన్ని ఏర్పరచుకొని అవసరమైన ఏర్పాట్లు చేసింది.

అత్యంత నిబద్ధతతో ప్రయాణికులకు భద్రతను కల్పిస్తూనే పైన పేర్కొన్న తరహా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తెగబడే వారిపై కఠిన చర్య తీసుకోవాలని కూడా ఆర్‌పీఎఫ్ సంకల్పించింది. జనసామాన్యం భద్రతకు భంగాన్ని కలిగించే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దిగకుండా ఉండాల్సిందిగా ప్రజాబాహుళ్యానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు రైల్వేల శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

రైల్వేలో ప్రయాణించే ఏ వ్యక్తికైనా అపాయాన్ని తలపెట్టిన ఎవరికైనా 5 సంవత్సరాల వరకు జైలు పాల్జేసే శిక్షను విధించడానికి ఆస్కారం ఉందని 1989 నాటి రైల్వే చట్టంలోని 153వ సెక్షన్ చెబుతోందని రైల్వే శాఖ ప్రకటనలో తెలిపారు. రైలు పెట్టెల విధ్వంసానికి పూనుకోవడం గాని లేదా అలాంటి ప్రయత్నాలు చేయడం గాని కూడా దీని పరిధిలోకి వస్తాయి. రైలుకు గాని లేదా ఇతర రోలింగ్ స్టాక్ (రైలు పెట్టెల)కు గాని నష్టం వాటిల్లజేసే నేరం కూడా 1989 నాటి రైల్వేల చట్టం 174 (ఎ) సెక్షన్‌లో ఓ భాగంగా ఉంది. ఈ సెక్షన్‌లో ప్రస్తావించిన నేరానికి పాల్పడితే రెండు సంవత్సరాల వరకు ఖైదు, రూ.2, 000 వరకు జరిమానా లేదా ఈ రెండు శిక్షలను కూడా కలిపి విధిస్తారు.

శంభాజీ నగర్‌లోని ఎస్‌బీ కళాశాలలో రాజ్యాంగ అవగాహన సంవత్సరం మరియు అమృత్ మహోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:ఉ పరాష్ట్రపతి, శ్రీ జగదీప్ ధంఖర్, 22 ఫిబ్రవరి, 2025న మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీ నగర్‌లో ఒకరోజు పర్యటనలో ఉన్నారు.

ఈ పర్యటనలో, మహారాష్ట్రలోని శంభాజీ నగర్‌లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మరాఠ్వాడా విశ్వవిద్యాలయం 65వ స్నాతకోత్సవానికి ఉపరాష్ట్రపతి ముఖ్య అతిథిగా అధ్యక్షత వహిస్తారు మరియు శంభాజీ నగర్‌లోని ౾ కళాశాలలో రాజ్యాంగ అవగాహన సంవత్సరం మరియు అమృత్ మహోత్సవ్‌ను ప్రారంభిస్తారు.

తన పర్యటనలో భాగంగా, శ్రీ ధంఖర్ కూడా ఎల్లోరాలోని గ్రుష్ణేశ్వర్ ఆలయంలో పూజలు చేసి ఆశీర్వాదాలు తీసుకుంటారు మరియు ఎల్లోరా గుహలను (కైలాష్ గుహ) సందర్శిస్తారు.

గీసుగొండలో కాంగ్రెస్ వర్గ పోరు..

వరంగల్, ఫిబ్రవరి 21: మండల ంలోని కొమ్మాలలో నిర్వహించేందుకు ఆర్జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రదం భరత్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ అవగాహన సదస్సుకు ఏర్పాటు చేసుకున్నారు. జిల్లాలో మొదటిసారిగా జరుగుతున్న ఈ సమావేశానికి ఆర్జీపీఆర్ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు కునాల్ బెనర్జీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ క్రమంలో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన విభాగాల్లో ఒకటైన రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన ఉద్దేశం గానీ, గాంధేయవాదం పై అవగాహన లేక వర్గ విభేదాలకు తావిస్తూ తమపై కక్ష సాధింపు చర్యతో సమావేశానికి హాజరైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని, కేసు పెట్టి, పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని బెదిరింపులకు గురి చేశారన్నారు.

పోలీసులు అనుమతి లేదంటూ అడ్డుకోవడంతో అక్కడున్న వారందరూ ఆందోళనకు గురయ్యారు. సమావేశం లో పంచాయతీరాజ్ చట్టం, పంచా యతీలకు అధికారాలు, విధులు, స్వయం పరిపాలన, ప్రజల భాగస్వా మ్యం, గాంధేయవాదం గురించి మాత్రమే వివరిస్తారని, ఎందుకు ఆపుతున్నారని ఆర్జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రదం భరత్ పోలీసులను ప్రశ్నించినప్పటికీ ఇక్కడ సమావేశం నిర్వహించరాదని పోలీసులు ఖరాకండిగా చెప్పటంతో సమావేశాన్ని హనుమకొండలోని కాంగ్రెస్ భవన్ కు మార్చారు. కాగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రోద్బలంతోనే సమావేశం కొమ్మాలలో జరగకుండా చేశారని ఆర్జీపీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. కాంగ్రెస్ పార్టీలో ఉ ంటూ పార్టీ అనుబంధ కార్యక్రమాలను, స్థానిక నాయకులను అడ్డుకోవడం సరైంది కాదని రదం భరత్ అసహనం వ్యక్తం చేశారు.

కేంద్రం గోధుమ స్టాక్ పరిమితిని మార్చి 31, 2025 వరకు సవరించింది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:భారత ప్రభుత్వం గోధుమల ధరలను నిశితంగా గమనిస్తుంది మరియు దేశంలోని వినియోగదారులకు ధరల స్థిరత్వాన్ని నిర్ధారించడానికి తగిన తగిన జోక్యాలను తీసుకుంటుంది. రబీ 2024లో మొత్తం 1132 ఒఓ గోధుమల ఉత్పత్తి నవోదైంది మరియు దేశంలో గోధుమలు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి.

మొత్తం ఆహార భద్రతను నిర్వహించడానికి మరియు హోర్డింగ్ మరియు నిష్కవటమైన ఊహాగానాలను నిరోధించడానికి, భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో వ్యాపారులు/టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు, పెద్ద చైన్ రిటైలర్లు మరియు ప్రాసెసర్‌లకు వర్తించే గోధుమలపై స్టాక్ పరిమితులను విధించింది. లైసెన్సింగ్ అవసరాలు, స్టాక్ పరిమితులు మరియు నిర్దేశిత ఆహార పదార్థాలపై కదలిక పరిమితుల తొలగింపు (సవరణ) ఆర్డర్, 2024 24 జూన్ 2024న జారీ చేయబడింది మరియు 09 సెప్టెంబర్ 2024న ఉ 11 డిసెంబర్ 2024న సవరించబడింది మరియు ఇది అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తిస్తుంది.

గోధుమల ధరలను నియంత్రించే నిరంతర ప్రయత్నాలలో భాగంగా, 31 మార్చి 2025 వరకు వర్తించే గోధుమ స్టాక్ పరిమితిని ఈ క్రింది విధంగా సవరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది:

పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పైలట్ల కోసం డిజిటల్ లైసెన్స్‌ను ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ. రామ్ మోహన్ నాయుడు ఈ రోజు పైలట్‌ల కోసం ఎలక్ట్రానిక్ పర్సనల్ లైసెన్స్ (ఇఖఒ)ని ప్రారంభించారు, ఇది భారతదేశ పౌర విమానయాన రంగం యొక్క భద్రత, భద్రత మరియు సామర్థ్యాన్ని ఆధునీకరించడానికి మరియు మెరుగుపరచడానికి రూపొందించిన గ్రౌండ్ బ్రేకింగ్ ఇనిషియేటివ్. ఈ పురోగతితో, ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఎఅయా) నుండి ఆమోదం పొందిన తరువాత, ఈ అధునాతన వ్యవస్థను అమలు చేసిన రెండవ దేశంగా భారతదేశం అవతరించింది ఇఖఒ అనేది పైలట్‌ల కోసం సాంప్రదాయ భౌతిక లైసెన్స్‌లను భర్తీ చేసే పర్సనల్ లైసెన్స్ యొక్క డిజిటల్ వెర్షన్. ఇది భారత ప్రభుత్వం యొక్క "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" మరియు "డిజిటల్ ఇండియా" కార్యక్రమాలకు అనుగుణంగా అతుకులు మరియు పారదర్శక ప్రక్రియను నిర్ధారిస్తూ వఉఅం మొబైల్ అప్లికేషన్ ద్వారా సురక్షితంగా యాక్సెస్ చేయబడుతుంది.

EPL యొక్క పరిచయం ICAO యొక్క సవరణ 178కి అనుబంధం 1 - పర్సనల్ లైసెన్సింగ్‌ను అనుసరిస్తుంది, ఇది మెరుగైన భద్రత మరియు సామర్థ్యం కోసం ఎలక్ట్రానిక్ లైసెన్స్‌లను స్వీకరించడానికి సభ్య దేశాలను ప్రోత్సహిస్తుంది. ప్రధాన ప్రపంచ విమానయాన నాయకులు, ఇప్పటికీ ఇలాంటి వ్యవస్థలను అమలు చేసే ప్రక్రియలో ఉండగా, డిజిటల్ ఏవియేషన్ సొల్యూషన్స్‌లో భారతదేశం విజయవంతంగా ముందంజ వేసింది.

కేంద్ర మంత్రి ఇలా వ్యాఖ్యానించారు, "భారత విమానయాన రంగం అపూర్వమైన వృద్ధితో, సమీప భవిష్యత్తులో మనకు సుమారు 20,000 మంది పైలట్లు అవసరం. పైలట్లు పౌర విమానయానానికి వెన్నెముక, మరియు eGCA మరియు EPLతో, భద్రతా కార్యకలాపాలకు మద్దతుగా వారి ఆధారాలకు నిజ-సమయ ప్రాప్యతను అందిస్తూనే, ప్రపంచవ్యాప్తంగా వారి సౌకర్యాన్ని మరియు ఉపాధిని మెరుగుపరచడానికి మేము వినూత్నమైన, సాంకేతికతతో నడిచే పరిష్కారాలను అందిస్తున్నాము.

ఈ అమలుకు ముందు, ఆఉఅం స్మార్ట్ కార్డ్ ఫార్మాట్‌లో పైలట్‌లకు లైసెన్స్‌లను జారీ చేసింది మరియు ఇప్పటి వరకు 62000 కార్డ్ లైసెన్స్‌లను జారీ చేసింది.

ప్రింటెడ్ కార్డ్‌లు అవసరమయ్యే 2024 సంవత్సరంలో జారీ చేయబడిన మొత్తం లైసెన్స్‌లు సుమారుగా 20,000 ఉన్నాయి, ఇది నెలకు సగటున 1,667 కార్డ్‌లు. ఇఖఒ ప్రారంభంతో, ప్రింటెడ్ కార్డ్‌ల అవసరం దశలవారీగా తగ్గుతుంది, ఇది లైసెన్సింగ్ ప్రక్రియను గణనీయంగా క్రమబద్ధీకరిస్తుంది.

అదనంగా, ఈ మార్పు కాగితం మరియు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ స్థిరత్వంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. డిజిటల్ ఆవిష్కరణల ద్వారా భారతీయ విమానయానాన్ని పునర్నిర్మించడానికి మరియు కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా చేయడానికి ఇతర పరివర్తన కార్యక్రమాలను కూడా మంత్రి హైలైట్ చేశారు. క్రమబద్ధీకరించబడిన లైసెన్సింగ్ కోసం వఉఅం ప్లాట్‌ఫారమ్, డ్రోన్‌ల కోసం డిజిటల్ స్కై ప్లాట్‌ఫారమ్ మరియు ఎయిర్‌లైన్ కార్యకలాపాల కోసం ఎలక్ట్రానిక్ ఫ్లైట్ ఫోల్డర్ (ఇఈఈ) కీలకమైన పురోగతిలో ఉన్నాయి.

పైలట్‌ల కోసం ఎలక్ట్రానిక్ పర్సనల్ లైసెన్స్ (ఇఖఒ) పరిచయం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

ఇది ఏవియేషన్ ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌గా భారతదేశం యొక్క స్థానాన్ని బలోపేతం చేస్తుంది మరియు మరింత పటిష్టమైన మరియు ట్యాంపర్ ప్రూఫ్ లైసెన్సింగ్ సిస్టమ్‌ను నిర్ధారిస్తుంది.

ప్రైమ్ మినిస్టర్ ఇంటర్న్‌షిప్ స్కీమ్ పైలట్ ఫేజ్ రౌండ్ 2 ప్రారంభంతో మరోసారి దరఖాస్తుల కోసం తెరవబడింది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:ప్రైమ్ మినిస్టర్ ఇంటర్న్‌షిప్ స్కీమ్ పైలట్ దశ యొక్క రౌండ్ 2 ప్రారంభంతో మరోసారి అప్లికేషన్‌ల కోసం తెరవబడింది. రౌండ్ 1లో 6 లక్షల కంటే ఎక్కువ దరఖాస్తుల తర్వాత, రౌండ్ 2 భారతదేశంలోని 730 కంటే ఎక్కువ జిల్లాల్లోని అగ్రశ్రేణి కంపెనీల లో 1 లక్ష కంటే ఎక్కువ ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందిస్తుంది.

చమురు, గ్యాస్ ఉ శక్తితో సహా రంగాలలో 300 కంటే ఎక్కువ అగ్ర కంపెనీలు; బ్యాంకింగ్ మరియు ఫైనాన్షియల్ సర్వీసెస్, ట్రావెల్ ఉ హాస్పిటాలిటీ, ఆటోమోటివ్, మెటల్స్ ఉ మైనింగ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఉ ఇండస్ట్రియల్, ఫాస్ట్-మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ మరియు మరెన్నో భారతీయ యువతకు నిజ-ప్రపంచ అనుభవం, నిపుణులతో నెట్‌వర్క్ మరియు వారి ఉపాధిని పెంచుకోవడానికి ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించాయి.

అర్హతగల యువత వారి పేర్కొన్న జిల్లా, రాష్ట్రం, సెక్టార్, ప్రాంతం మరియు ఫిల్టర్ ఇంటర్న్‌షిప్‌ల ఆధారంగా వారి పేర్కొన్న ప్రస్తుత యాడ్ నుండి అనుకూలీకరించదగిన పరిధిలో ఇంటర్న్‌షిప్‌లను అన్వేషించవచ్చు మరియు ఎంచుకోవచ్చు.

దరఖాస్తు గడువు తేదీ వరకు దరఖాస్తుదారు గరిష్టంగా 3 ఇంటర్న్‌షిప్‌ల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

రౌండ్ 2 కోసం, ఈ ఇంటర్న్‌షిప్‌లకు అవసరమైన అర్హతల ఆధారంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఎంఎలు, రోజ్‌గర్ మేళాలు మొదలైన వాటిలో గరిష్ట సంఖ్యలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు ఉన్న జిల్లాల్లో 70 కంటే ఎక్కువ ఎఇఐ ఈవెంట్‌లు భారత దేశంలో నిర్వహించబడుతున్నాయి. ఇంకా, జాతీయ స్థాయి డిజిటల్ ప్రచారాలు బహుళ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా అలాగే ఇన్‌ఫ్లుయెన్సర్‌ల ద్వారా అవకాశాలు మరియు యువతకు సంబంధించిన ఏకాగ్రత ఆధారంగా జరుగుతు న్నాయి.

అర్హత గల యువత ఇక్కడ దరఖాస్తు చేసుకోవచ్చు: https://pminternship.mca.gov.in/

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ - కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నేతృత్వంలో - భారతదేశం లోని అగ్రశ్రేణి కంపెనీలలో 12 నెలల చెల్లింపు ఇంటర్న్‌షిప్‌లను అందించడం ద్వారా భారతదేశ యువత జనాభా సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి రూపొందించబడింది.

ఈ పథకం 21 నుండి 24 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటుంది, వారు ప్రస్తుతం ఎటువంటి పూర్తి-సమయం అకడమిక్ ప్రోగ్రామ్‌లో లేదా ఉ పాధిలో నమోదు చేసుకోలేదు, వారి కెరీర్‌ను ప్రారంభించేందుకు వారికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది.

నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ ఈశాన్య రాష్ట్రాల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ యొక్క చొరవతో నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ (ఔఅఊ), భారతదేశంలోని ఈశాన్య ప్రాంతంలో అపూర్వమైన విజయాన్ని సాధించింది. ఈ ప్రాంతంలోని రాష్ట్రాలలో, వినియోగదారుల ఫిర్యాదుల నమోదులు మరియు తీర్మానాలలో గణనీయమైన పెరుగుదలను నమోదు చేస్తూ, అరుణాచల్ ప్రదేశ్ అత్యుత్తమ పనితీరును కనబరిచింది. 2020లో 318 ఫిర్యాదులతో, 2024లో 15,860 వినియోగదారుల ఫిర్యాదులు నమోదవడానికి దారితీసిన వివిధ మార్గాల ద్వారా ఔఅఊకి చే

కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి ..వెల్లడించిన సిఎండి బలరామ్

–కాలుష్య రహిత భారత్ కోసం కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరం
–కీలక ఖనిజాల లో భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషిచేద్దాం.
–కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం సింగరేణి శ్రీకారం
–జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సింగరేణి సీఎండీ .బలరామ్

హైదరాబాద్, ఫిబ్రవరి 21:బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని,

ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత " నెట్ జీరో " దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల) ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రా నిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువ గా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. కనుక పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని,ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే మరియు ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వేలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు..

ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కో–ఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీ.ఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యాప్తంగా అమెరికన్ ఫుట్‌బాల్ అకాడమీలు..!

హైదరాబాద్, ఫిబ్రవరి 21: : అమెరికన్ ఫుట్ బాల్, ఫ్లాగ్ ఫుట్ బాల్ అకాడమీలు తెలంగాణ వ్యాప్తంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ అమెరికన్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (టాఫా) నూతన అధ్యక్షులు చాగన్ల బల్విందర్ నాథ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమెరికన్ ఫుట్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్‌లను ప్రోత్సహించి అభివృద్ధి చేయాలన్న టాఫా లక్ష్యంలో భాగంగా రాష్ట్ర నలుమూలల్లో ఈ క్రీడల అభివృద్ధికి సంబంధించి క్షేత్రస్థాయి చర్యలపై దృష్టి పెట్టి రాష్ట్రంలో మంచి క్రీడ సంస్కృతిని రూపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

2025 –28 కాలానికి టాఫా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం బేగంపేట్‌లోని హోటల్ హరిత ప్లాజాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాబోయే రోజుల్లో టాఫా చేపట్టనున్న కార్యక్రమాలను సంస్థ ప్రధాన కార్యదర్శి నడిపల్లి సుధాకర్ రావు, భారత జట్టు కెప్టెన్ (అమెరికన్ ఫుట్బాల్) జీవి మణికంఠ రెడ్డి, ఏఎఫ్ఎఫ్ఐ సీఈవో సందీప్ చౌదరి ఎల్లతో కలిసి వెల్లడించారు.

ఈ సందర్భంగా బల్విందర్ నాథ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమెరికన్ ఫుట్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్ అకాడమీ స్థాపించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, ఇది యువతకు ఔత్సాహిక అథ్లెట్లకు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ క్రీడలో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. ఈ క్రీడలను రాష్ట్రవ్యాప్తంగా మండలాలు జిల్లాల స్థాయిలో విస్తరించేందుకు వీలుగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాయిలో ఔత్సాహిక క్రీడాకారులను ఎంపిక చేసి తగిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయిలో టాఫా అసోసియేషన్ లను ఏర్పాటు చేస్తూ, రాబోయే సంవత్సరాల్లో గచ్చిబౌలిలో అమెరికన్ ఫుట్‌బాల్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ క్రీడాకు సంబంధించి అంతర్జాతీయ మ్యాచ్‌ను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. టాఫా ఉద్దేశాలను తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

కరీంనగర్, ఫిబ్రవరి 21:ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ చౌదారపు గంగాధర్ అన్నారు. శుక్రవారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పైలైట్ ప్రాజెక్ట్ కింద నాయకపు గూడెం ఎంపిక చేయగా గ్రామంలో లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలకు అధికారులు ముగ్గుపోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు పనులను వేగవంతం చేయాలని పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ నలీం, ఏఈ రాజమల్లయ్య, వైస్ ఎంపిపి కొంద్రా రాంచందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు గుర్రాల రాజేందర్ రెడ్డి, రాజేశ్వరి, కార్యదర్శి నాగరాజు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ టు మదీనా.. కొత్త విమాన సర్వీసులు ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 21:జీఎంఆర్ హైదరాబాద్(శంషా బాద్) ఎయిర్‌పోర్టు నుంచి మక్కాకు ఇండిగో ఎయిర్‌లైన్స్ నూతన సర్వీస్‌లను శుక్రవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపర్చడం కోసం విమాన సర్వీన్‌లు ఉపయోగపడుతాయని వివరించారు.

వారంలో సోమ, గురు, శనివారాల్లో విమాన సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రెండు దేశాల మధ్య 5 గంటల 47 నిమిషాలు సమయం పడుతుందని తెలిపారు. అనంతరం ఎయిర్‌పోర్టు సీఈవో ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ మక్క మదీనాకు హైదరాబాద్ నుంచి ఇండిగో తొలివిమాన సర్వీస్‌ను అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రపంచంలోని అత్యంత ప్రముఖమైన ఆధ్యాత్మిక నగరాలలో ఒకటైన మదీనా నగరానికి అనుసంధానించే ప్రత్యేక ప్రయాణ అనుభవాన్ని ప్రయాణికులకు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎయిర్‌లైన్స్ అధికారులు పాల్గొన్నారు.

ఇండియన్ నేవీ కోసం థర్డ్ ఫ్లీట్ సపోర్ట్ షిప్ యొక్క స్టీల్ కటింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:ఐదు ఫ్లీట్ సపోర్ట్ షిప్స్ (ఈఆర్)లో మూడవ స్టీల్ కటింగ్ వేడుక 20 ఫిబ్రవరి 25న కట్టుపల్లిలోని ఓ/బ ఒడు షిప్‌యార్డ్‌లో, తమిళనాడు మరియు పుదుచ్చేరి నేవల్ ఏరియా కమాండింగ్ ఫ్లాగ్ ఆఫీసర్ ఫ్లీ ంటఎ సతీష్ షెనాయ్ మరియు ఇండియన్ నేవీ, హిందూస్థాన్ (ఎఎ) సీనియర్ అధికారుల సమక్షంలో జరిగింది. ఐదు ఫ్లీట్ సపోర్ట్ షిప్‌ల (ఈఆర్) కొనుగోలు కోసం భారత నావికా దళం ఆగస్టు 2023లో ఊఒఒతో ఒప్పందం కుదుర్చుకుంది, డెలివరీ 2027 మధ్యలో ప్రారంభమవుతుంది. పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య బలాన్ని ప్రదర్శిస్తూ, ఊఒఒ దేశం యొక్క నౌకానిర్మాణ సామర్థ్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి మరియు డెలివరీ కోసం కఠినమైన సమయపాలనలను చేరుకోవడానికి ఓ/బ ఒడు షిప్‌యార్డ్, కట్టుపల్లికి రెండు ఈఆర్ యొక్క పాక్షిక నిర్మాణాన్ని ఒప్పందం కుదుర్చుకుంది.

ఇండక్షన్‌లో, ఈఆర్ సముద్రంలో ఫ్లీట్ షిప్‌లను తిరిగి నింపడం ద్వారా ఇండియన్ నేవీ యొక్క బ్లూ వాటర్ సామర్థ్యాలను పెంచుతుంది. 40,000 టన్నుల కంటే ఎక్కువ స్థానభ్రంశం కలిగిన ఈ నౌకలు ఇంధనం, నీరు, మందుగుండు సామాగ్రి మరియు దుకాణాలు నౌకాశ్రయానికి తిరిగి రాకుండా సుదీర్ఘ కార్యకలాపాలను ఎనేబుల్ చేయగలవు, తద్వారా ఫ్లీట్ యొక్క విస్తరించిన పరిధిని మరియు చలనశీలతను మెరుగుపరుస్తుంది. వారి ద్వితీయ పాత్రలో, ఈ నౌకలు సిబ్బందిని తరలించడానికి మరియు ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక సామగ్రిని త్వరితగతిన డెలివరీ చేయడానికి మానవతా సహాయం మరియు విపత్తు సహాయ (ఊంఆఖీ) కార్యకలాపాలకు అమర్చబడతాయి.

స్వదేశీ తయారీదారుల నుండి మెజారిటీ పరికరాలను పూర్తిగా స్వదేశీ డిజైన్ మరియు సోర్సింగ్‌తో, ఈ ప్రాజెక్ట్ భారతీయ షిప్‌బిల్డింగ్ పరిశ్రమను ప్రోత్సహిస్తుంది మరియు ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా మరియు మేక్ ఫర్ ది వరల్డ్ యొక్క ఉనీఎ కార్యక్రమాలకు అనుగుణంగా ఉంటుంది.

టాటా పికప్ ట్రక్ బోల్తా పడి ఒకరు మృతి.. 8 మంది కూలీలకు గాయాలు

సంగారెడ్డి, ఫిబ్రవరి 21: మెదక్ జిల్లాలో విషాదం నెలకొంది. అదుపుతప్పి పికప్ ట్రక్ బోల్తా పడటంతో ఓ కూలీ అక్కడికక్కడే మృతి చెందారు. మరో 8 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..765 డీజీ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు పక్కన ఏర్పాటు చేయు సూచిక బోర్డుల లోడ్‌తో ఉన్న టాటా పికప్ ట్రక్ వాహనంలో బిహార్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన తొమ్మిది మంది కూలీలు సిద్దిపేట నుంచి రామాయంపేట వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో నిజాంపేట శివారులో గల ఇరుకుగా ఉన్న శీరిక వాగు వంతెన వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయే ప్రయత్నంలో లోడ్‌తో ఉన్న పికప్ ట్రక్ అదుపుతప్పి రోడ్డు కిందికి పడిపోయింది. ఈ ప్రమాదంలో కర్ణాటకలోని రాయిచూర్ ప్రాంతానికి చెందిన కూలీ అవ్రేశ్(28) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో 8 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రమాదం గురించి విషయం తెలుసుకున్న నిజాంపేట పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగ్రాతులను 108 అంబులెన్స్ ద్వారా సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ ప్రమాదంపై విచారణ చేపడుతున్నట్లు ఏఎస్సై జైపాల్ రెడ్డి తెలిపారు.

డంపింగ్ యార్డ్ పెడితే 2వేల టన్నుల చెత్త వస్తుంది : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 21: ప్యారానగర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే సుమారు రెండు వేల టన్నుల చెత్త జీహెచ్ఎంసీ నుంచి వస్తుందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గుమ్మడిదల మండలం ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా నర్సాపూర్ పట్టణంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. రిలే నిరాహార దీక్షలో భాగంగా నర్సాపూర్ పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగులు శుక్రవారం దీక్షలో కూర్చున్నారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వారికి సంఘీభావంగా మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ నుంచి చెత్తను తరలించడానికి సుమారు 200 నుంచి 250 చెత్త టిప్పర్లు రోడ్లపై తిరగడం జరుగుతుందని, దీంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని గుర్తుచేశారు. ప్యారానగర్‌లో డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేస్తే వర్షం పడ్డప్పుడు ప్రతి నీటి బొట్టు రాయారావు చెరువులోకి వస్తుందని దీంతో చెరువు కాలుష్యం అవుతుందని అన్నారు. డంపింగ్ యార్డుతో దుర్గంధం వస్తుందని, గాలి, నీరు కలుషితం అవుతాయని సూచించారు. జవహర్‌నగర్ ప్రాంతవాసులు కోర్టును ఆశ్రయించగా జీహెచ్ఎంసీ పరిధిలోని డంపింగ్‌యార్డులను ఏర్పాటు చేసి చెత్తను తరలించాలని గతంలో కోర్టు తెలిపిందని దీనికి విరుద్ధంగా ప్యారానగర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మండిపడ్డారు.

గుమ్మడిదల మండలానికి చెందిన ప్రజలు డంపింగ్‌యార్డ్ వద్దని తీర్మానం చేసినప్పుడే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆపేసిందని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దుర్మార్గంగా వందల మంది ప్రజాప్రతినిధులను అరెస్ట్ చేసి టిప్పర్లతో మట్టిని తీసుకువచ్చి పనులు ప్రారంభించిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ డంపింగ్‌యార్డు నిర్మాణాన్ని మానుకోవాలని లేదంటే ఈ పోరాటాన్ని ఆపేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్యంగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, జేఏసీ నాయకులు రాజేందర్, షేక్ హుస్సేన్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి: అరవింద్ కుమార్ గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 21: తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్క నర్సింహులు, టీటీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎం.అరవింద్ కుమార్ గౌడ్ సూచించారు. టీడీపీ హైదరాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ నాగు నగేశ్, సభ్యులు అన్వర్ హుసేన్ ఆధ్వ ర్యంలో పలువురు నేతలు వారిని శుక్రవారం కలిశారు.

బహదూర్‌పురా నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో టీడీపీ సభ్యత్వ నమోదు చేయించామని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ దూద్‌బౌలి, మహారాజ్ గంజ్‌తోపాటు పలు ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో మహ్మద్ అహ్మద్ షరీఫ్, ఎం.భార్గవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్

హైదరాబాద్, ఫిబ్రవరి 21: రసాయన శాస్త్రం అధ్యాపకురాలు అనితకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించడం గర్వకారణమని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట) ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్ అన్నారు. డాక్టరేట్ పొందిన అధ్యాపకురాలు అనితను కళాశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు అభినందించి ఆత్మీయ సన్మానం చేశారు. అనిత 'ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్ అండ్ స్టెబిలిటీ ఇండికేషన్ మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ బై ఆర్పి హెచ్‌పీఎల్‌సీ, యూపీఎల్‌సీ అంశంపైన ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సునీత మంజరి పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఆమెకు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

కంది పంట దిగుబడులను పరిశీలించిన కలెక్టర్

ఆదిలాబాద్, ఫిబ్రవరి 21:మండలంలోని హస్నాపూర్ గ్రామ రైతులు పండించిన కంది పంటనుశుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు వేదికలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పంట దిగుబడుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎకరానికి కందులు ఆరు నుంచి ఏడు క్వింటాళ్లు పండుతాయని రైతులు కలెక్టర్‌కు వివరించారు.

పండిన పంటను ప్రభుత్వమే కొనేలా చూడాలని అన్నారు. రైతుల సమస్యలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీందర్, వ్యవసాయ విస్తరణ అధికారి అమీరోద్దిన్, నాయకులు రాంచందర్ రెడ్డి, నర్సింగ్ రైతులు ఉన్నారు.

లిఫ్టులో ఇరుక్కున్న బాలుడు.. ప్రాణాలతో కాపాడిన 108 సిబ్బంది

హైదరాబాద్, ఫిబ్రవరి 21: లిఫ్ట్‌లో ఇరుక్కున్న బాలుడిని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మజీద్ హుస్సేన్, 108 సిబ్బంది కలిసి ప్రాణాలతో కాపాడారు.

వివరాల్లోకి వెళ్తే.. శాంతినగర్‌లోని హాకీ గ్రౌండ్ ఎదురుగా ఉన్న మఫర్ అపార్ట్‌మెంట్ లిఫ్ట్‌లో అర్నవ్ అనే ఐదు సంవత్సరాల బాలుడు ఇరుక్కున్నాడు. నాలుగో అంతస్తులో ఉండగా ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు సమాచారం అందించడంతో నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మజీద్ హుస్సేన్ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు . పోలీసుల సహకారంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 ఈఎంటి తజుద్దీన్, పైలెట్ సురేశ్ కలిసి బాలుడిని లిఫ్టులో నుంచి తీసుకుని సిపిఆర్ చేస్తూ నీలోఫర్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ డాక్టర్లు మెరుగైన వైద్యం అందించి బాలుడి ప్రాణాలను కాపాడారు. 108 సిబ్బందిని, డాక్టర్లను ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అభినందించారు.

అత్తాపూర్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 21:కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా డబ్బులు, సమయం వృధా చేసుకోకుండా కేసులను పరిష్కరించుకోవచ్చని రంగారెడ్డి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జీ, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సీహెచ్ పంచాక్షరి తెలిపారు. అత్తాపూర్ వాసుదేవారెడ్డినగర్ కాలనీలో శుక్రవారం నూతనంగా నాంపల్లి శ్రీకాంత్, శంకర్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీహెచ్ పంచాక్షరి మాట్లాడుతూ.. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మీడియేషన్ సెంటర్ అత్తాపూర్‌లో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు వివిధ సమస్యలపై ఇక్కడ పరిష్కరించుకోవటానికి అనుకూలంగా ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌లో అనుసరించాల్సిన విధివిధానాలపై మూడు రోజుల పాటు శిక్షణ పొందిన 15 మందికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏపీ సీనియర్ జడ్జి కళార్చన, రంగారెడ్డి జిల్లా డిఎల్ఎస్ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై, శిక్షణ పొందిన మీడియేషన్ సెంటర్ సభ్యులు రామారావు, సురేష్‌తో పాటు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చిరు వ్యాపారాలు నిర్వహించుకోవాలి : ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్, ఫిబ్రవరి 21:రోడ్లపై రాకపోకలు సాగించే ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్ పాత్ వ్యాపారులకు చెప్పారు. రాంగోపాల్‌పేట డివిజన్‌లోని అంజలీ థియేటర్, చిత్ర దర్గా పరిసరాలలో పుట్ పాత్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదల పట్ల ట్రాఫిక్ పోలీసులు కర్కశంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. దీంతో వారు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి తమ జీవనోపాధి లేకుండా చేస్తే తమ కుటుంబాలు వీధిన పడుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ట్రాఫిక్, జీహెచ్ఎంసీ అధికారులతో పలుమా ర్లు సమావేశమై పుట్ పాత్ వ్యాపా రుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, వారిని ఇబ్బందులు పెట్టొద్దని కోరారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యటించి పరిస్థితులను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవతో అంజలీ థియేటర్, చిత్ర దర్గా పరిసరాలలో తొలగించిన పుట్ పాత్ వ్యాపారులు తిరిగి వ్యాపారాలు చేసుకునేందుకు అధికారులు అనుమతించారు. దీంతో పుట్ పాత్ వ్యాపారులు శుక్రవారం రాంగోపాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తమకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రాంగోపాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, పుట్ పాత్ వ్యాపారులు సతీష్, నర్సింగ్ రావు, శంకర్, చిన్న, రాణి, సన్నీ, అనిత తదితరులు ఉన్నారు.

శ్రీమతి రక్షా నిఖిల్ ఖడ్సే 26వ మహారాష్ట్ర స్టేట్ ఇంటర్-యూనివర్శిటీ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:కేంద్ర యువజన వ్యవహారాలు డ క్రీడల శాఖ సహాయ మంత్రి శ్రీమతి. రక్షా నిఖిల్ ఖడ్సేతో పాటు శ. మహారాష్ట్ర లోని చంద్రాపూర్‌లో 26వ మహారాష్ట్ర స్టేట్ ఇంటర్-యూనివర్శిటీ స్పోర్ట్స్ మీట్‌ను ఈరోజు ప్రారంభించిన మహారాష్ట్ర ప్రభుత్వంలోని ఎమ్మెల్యే డ మాజీ మంత్రి సుధీర్ ముంగంటివార్.

గడ్చిరోలిలోని గోండ్వానా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీ రాష్ట్ర స్థాయి క్రీడా ఉత్సవాలను నిర్వహించే గౌరవాన్ని పొందడం విశ్వవిద్యా లయ చరిత్రలో మొదటిసారిగా గుర్తించబడింది.

పల్లెటూరి పిల్లగాండ్లు పుస్తకావిష్కరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 21:విద్యార్థులు ఆసక్తితో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ధర్మారం మండల విద్యాధికారి ప్రభాకర్ అన్నారు. మాతృభాష దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింహులపల్లిలో విద్యార్థులు రాసిన "పల్లెటూరి పిల్లగాండ్లు" పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధం గా చదవాలని, పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి మార్కులు పొందాలని సూచించారు. విద్యార్థులు ఏ విషయాన్నైనా అసక్తితో నేర్చుకుంటే ఉత్తమ ఫలితాలు పొందవచ్చని అందుకు నిదర్శనమే నర్సింహుల పల్లె బడిపిల్లలు రాసిన 'పల్లెటూరి పిల్లగాండ్లు' ఆత్మకథల పుస్తకమని అన్నారు. పాఠశాలకు చెందిన19 మంది విద్యార్థులు రాసిన ఆత్మకథలను తెలుగు ఉపాధ్యాయుడు కందుకూరి భాస్కర్ పుస్తకరూపంలో తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఈ పల్లెటూరి పిల్లగాండ్ల పుస్తకాన్ని ప్రముఖ సాహితీవేత్త, తెలుగు ఉపన్యాసకులు ఎర్రోజు వెంకటేశ్వర్లు పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బొజ్జ నరేందర్ అధ్యక్షత వహించగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రజిత మల్లేశం తో పాటు పుస్తక సంపాదకులు కందుకూరి భాస్కర్ ఉపాధ్యాయులు రమేష్, పుష్పలత, శ్రీనివాస చక్రవర్తి, రాం చంద్రారెడ్డి, సతీష్ కుమార్, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌కి అనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు..

-సమ్మిళిత అభివృద్ధి.. పెట్టుబడుల సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన....

-ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి....

కరీంనగర్, ఫిబ్రవరి 21: (నేటినిజం ప్రతినిధి) 2047 నాటికి వికసిత్ భారత్ అభివృద్ధి చెందిన భారతదేశం) లక్ష్యానికి అనుగుణంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని , దేశ స్థితిగతిని మార్చే విధంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, త్వరిత, సమ్మిళిత, అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అద్భుతమైన బడ్జెట్ రూపొందించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురందరేశ్వరి అన్నారు. 2025- 2026 కేంద్ర బడ్జెట్ పై శుక్రవారం రోజున కరీంనగర్లోని వైశ్య భవన్లో మేధావులతో నదన్సుకు పురందరేశ్వరి వముఖ్యఅతిథి: గా హాజరైమాట్లాడారు.అంతకుముందు కరీంనగర్లోని శ్వేతా హోటల్లో బడ్జెట్ కేటాయింపుల అంశంపై మీడియాతో ఆమె మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల పై తగిన అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పార్టీ ఆదేశాలమేరకు కార్యక్రమాలుజరుగుతున్నాయన్నారు. ప్రధానంగా బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కేటాయింపులు ఉన్నాయన్నారు. రక్షణ , విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ ల కు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. రక్షణ రంగానికి 6 లక్షల 80 వేల కోట్లు, హోం మంత్రిత్వ శాఖకు రెండు లక్షల 33 వేల కోట్లు, వ్యవసాయ రంగానికి రెండు లక్షల 75 వేల కోట్లు , వైద్యానికి 96 వేల కోట్లు, విద్యకు 50 వేల కోట్లు ఇలా ప్రతి ఒక్క ప్రధాన రంగానికి అద్భుతమైన కేటాయింపులు ఈ బడ్జెట్ లో జరిగాయన్నారు. ముఖ్యంగా 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ లేదనే ప్రకటన కోట్లాదిమంది కి సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గరీబి హటావో నినాదంతో దేశాన్ని దశాబ్దాలు ఏలిన కాంగ్రెస్ పేదరికాన్ని నిర్మూలించలేకపోయిందన్నారు. గత పదేళ్ల మోడీ ప్రభుత్వ పాలనలో సాధించిన అభివృద్ధి, సంస్కరణలతో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధి మందగించిన భారత్ మెరుగైన పనితీరు సాధించిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట , అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఉచిత రేషన్ బియ్యం, గ్రామీణ ఉపాధి హామీ పనులునిధులతో డంపు యార్డ్ నిర్మాణాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు , స్వచ్ఛభార త్ ద్వారా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం , పల్లె ప్రకృతి వనాలు , ప్రతి గ్రామంలో వీధి దీపాలు, పంట నష్ట పరిహారం కింద పసల్ బీమా యోజన, మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు , ప్రధానమంత్రి మాతృ వందన యువజన ద్వారా గర్భిణీ స్త్రీలకు సహాయం, దేశంలోని ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ను కల్పించాలనేఉద్దేశంతో జన్ ధన్ యోజన (జీరో అకౌంట్స్) తీసుకువచ్చి , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి భీమా యోజన స్కీంలను అమలు చేస్తూ, నేరుగా ప్రతి సంక్షేమ ఫల మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. అలాగే ఆడపిల్లల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన, పీఎం కిసాన్ సమ్మన్ నిధి యోజన, పీఎం కిసాన్ మన్ ధన్ యోజన బ్యాంకు ద్వారా 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలకు పింఛన్ పొందే పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, సంసద్ ఆదర్శ గ్రామ యోజన , రాష్ట్రీయ గ్రామీణ అజీవక మిషన్, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా నిరుద్యోగులకు స్కిల్స్ కొరకు దేశవ్యాప్తంగా ఉచిత ట్రైనింగ్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరిఇంటి కల నెరవేర్చడం, ప్రధానమంత్రి ముద్ర యోజన (చిన్న వ్యాపారుల రుణం కోసం), అటల్ పెన్షన్ యోజన , ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంతో 18 కులాలు 14 చేతివృత్తుల వారికి లబ్ధి చేకూర్చే ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. అలాగే స్టార్టప్, (మేకింగ్ ఇండియా ప్రోగ్రాం) ద్వారా అంకుర పరిశ్రమలు, సర్వీస్ రంగాలకు తగిన ప్రోత్సాహం, నేషనల్ లవ్లీ స్టాక్ మిషన్ , నాన్ అగ్రికల్చర్ (డైరీ, కోళ్ల, ఫిష్ యూనిట్లకు 50 లక్షల సబ్సిడీ తో) కార్యక్రమాలు, రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా స్వదేశీ ఆవుల రక్షణ , జాతుల అభివృద్ధి కొరకు, పాల ఉత్పత్తుల పెంపుదల కొరకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు అందిస్తుంది అన్నారు. లేబర్ ఇన్సూరెన్స్, ఈ శ్రమ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఆయుష్మాన్ భారత్ లాంటి స్కీంలతో ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేసిందన్నారు. అలాగే రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు , బలహీన వర్గాలు, దళిత, గిరిజన, వైనార్టీ, నిరుద్యోగుల సంక్షేమం, అభివృద్ధికోసం అనేక పథకాలను తీసుకువచ్చి , వారందరికీ చేయూతనిస్తోందన్నారు. పదేళ్ల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ప్రస్తుతం బడ్జెట్లో మరిన్ని కొత్త పథకాలను ప్రకటించిందన్నారు . పప్పు ధాన్యాల ఉత్పత్తికి, పండ్లు కూరగాయల ఉత్పత్తికి పీఎం దన్ దాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 3 లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణం తగ్గ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ మినహాయించడం , ప్రభుత్వాసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం , క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చావుకోగా లభించే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి, మహిళల అభివృద్ధి కోసం బడ్జెట్లో తగిన నిధులు కేటాయించారని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా బడ్జెట్ ఉందన్నారు. కానీ తల పేరుతో ప్రజలను మాయం చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, వికసిత్ భారత్ బడ్జెట్ ప్రోగ్రాం స్టేట్ కోఆర్డినేటర్ గంగిడి మనోహర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, తాజా మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘోర ప్రమాదం.. ట్రక్కును ఢీ కొట్టిన బస్సు.. ఏడుగురు మృతి

గుజరాత్, ఫిబ్రవరి 21: గుజరాత్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు.. ఓ ట్రక్కును బలంగా ఢీ కొట్టింది . ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. కచ్ ప్రాంతంలో శుక్రవారం ఈ ప్రమాదం జరిగింది.

వివరాల్లోకి వెళ్తే.. దాదాపు 40 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు కేరా ముంద్రా రోడ్డు లోకి రాగానే ఓ ట్రక్కును ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

టీటీడీకి అశోక్ లేలాండ్ మినీ ట్రక్కు విరాళం

తిరుపతి, ఫిబ్రవరి 21: తిరుమల శ్రీవారికి శుక్రవారం ఒక మినీ ట్రక్కు విరాళంగా అందింది. అశోక్ లేలాండ్ కంపెనీ బిజినెస్ హెడ్ విష్ణవ్ షా రూ.6.60 లక్షల విలువైన అశోక్ లేలాండ్ కంపెనీకి చెందిన సాథీ మినీ ట్రక్కును అందజేశారు.ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహన తాళాలను ఆలయ ఏఈవో మోహన్ రాజుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ డీఐ సుబ్రహ్మణ్యం, అశోక్ లేలాండ్ సేల్స్ హెడ్ శ్రీకాంత్ రాజ పాల్గొన్నారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 59,776 మంది భక్తులు దర్శించుకోగా 22,386 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.24 కోట్లు ఆదాయం(ఎనిఇనీఎవ) వచ్చిందని ఆలయ అధికారులు వెల్లడించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 30 కంపార్టుమెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని వివరించారు.

పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది : సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి



హనుమకొండ, ఫిబ్రవరి 21:పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక రెడ్ బుక్ డే విడుదల సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని భాషలలో అచ్చు అయి నేటికీ ఎక్కువ సంఖ్యలో కమ్యూనిస్టు ప్రణాళికను అధ్యయనం చేస్తున్నారని, దాని మార్గంలో కొనసాగేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలోమతోన్మాదులు మూఢ నమ్మకాలు పెంచి పోషిస్తున్నారని, వారికి సైన్స్ మీద నమ్మకం ఉండదని, ప్రపంచ మానవాళి మనగడ కోసం కమ్యూనిస్టులు బూర్జువా వర్గంపై నిరంతరం పోరాడుతున్నారని, సైన్స్‌ను, భౌతికవాదాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

నేటి కార్పొరేట్ యుగంలో మూఢనమ్మకాల విస్తృత ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నారని, వేగంగా మానవుడు కంప్యూటర్ యుగంలో కొనసాగుతున్న నేటి సందర్భంలో దేశంలో జాతీయ వాదం పేరుతో వారు అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నారని అన్నారు. పెట్టుబడుదారి వ్యవస్థ బలపడే కొద్ది సమాజంలో అంతరాలు పెరుగుతాయని, పెట్టుబడిదారి వ్యవస్థలో నిరుద్యోగం పెనుభూతంలా కొనసాగుతుందన్నారు.

కమ్యూనిస్టు ప్రణాళిక ఏర్పడి 177 సంవత్సరాలు కొనసాగుతున్నా ప్రపంచంలో అన్ని భాషల్లో ఎక్కువగా ప్రచురితం అయ్యి ప్రజలు చదువుతున్నారని, కారల్ మార్క్స్, ఎంగెల్స్.. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎలా దోపిడీ గురవుతున్నారో కార్మికులు తమ హక్కుల సాధన కోసం పెట్టుబడుదారి వ్యతిరేకంగా సమాజ స్థాపన కోసం అంతరాలేని సమాజం కోసం బానిస సమాజానికి వ్యతిరేకంగా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా.. వెట్టి చాకిరి ఎనిమిది గంటల పని విధానం కోసం ఎలా ఉద్యమించాలో తెలిపారన్నారు. ప్రపంచ గతిని మార్చిన కమ్యూనిస్టు ప్రణాళిక ను కార్యకర్తలు నాయకులు ఎక్కువ సంఖ్యలో నిరంతరం అధ్యయనం చేయాలని, దేశ పరిస్థితులను ఆ ప్రాంతంలో పరిస్థితులను అధ్యయనం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్క్స్ ఎంగెల్స్.. రచనలను. చదవాలని నిరంతరం అధ్యయనం సమాజాన్ని మార్పు కోసం సమాజ స్థాపన కోసం ముందుకు సాగాలని ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు కోరారు. అనంతరం కమ్యూనిస్టు ప్రణాళిక పుస్తకాలను మరి పార్టీసాహిత్యాన్ని కార్యకర్తలకు నాయకులకు పంపిణీ చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్,అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెరు వీరస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి, నాయకులు బత్తిని సదానందం, వేల్పుల సారంగ పాణి, కొట్టెపాక రవి, కండె నరసయ్య, దామెర సుదర్శన్, ఏదునూరి వెంకటరాజం, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తూ పట్టుబడిన ముఠా..

హైదరాబాద్, ఫిబ్రవరి 21: మాదాపూర్‌లో మిట్టమధ్యాహ్నం గంజాయి సేవిస్తున్న ముఠాను మాదాపూర్ పోలీసులు పట్టుకున్నారు. ఒక మహిళ సహా.. ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారికి డ్రగ్స్ కిట్స్‌తో పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చింది. దాంతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖానామెట్(ఐఫ్టజీనిజీఎవబి)లోని జీఆర్‌నీ (జి.రామచంద్రారెడ్డి) రెసిడెన్సీలో నివా సం ఉంటున్న అక్కిరెడ్డి వెంకటేశ్ తన స్నేహితులతో కలిసి గంజాయి సేవిస్తున్నట్లు పోలీసులకు మధ్యాహ్నం సమాచారం అందింది.

దాంతో ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగి నిందితులు అక్కిరెడ్డి వెంకటేష్, పి. విజయరెడ్డి, ఎం.రాహుల్, ఎస్.శివకుమార్, ప్రియాంకరెడ్డిలను అదుపదులోకి తీసుకున్నారు. వారికి డ్రగ్స్ కిట్స్‌తో యూరిన్ పరీక్షలు నిర్వహించగా గంజాయి తీసుకున్నట్లు తేలింది. దాంతో వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అందరికీ రుణమాఫీ.. అదో అందమైన కట్టుకథ : హరీశ్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 21: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతు న్నాయని హరీశ్‌రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు.

అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారు అని హరీశ్‌రావు నిలదీశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు.

ఈరోజు గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తరు. ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించు. ఏడు వదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు. అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

చేనేత ఉత్పత్తులపై ఏపీ-తమిళనాడు కీలక ఒప్పందం !

అమరావతి, ఫిబ్రవరి 21:చేనేత వస్త్రాల విక్రయానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌ను విస్తరించేందుకు ఏపీకి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో-ఆప్టెక్స్ మధ్య ఈ కీలక ఒప్పందం కుదిరింది.

రెండు రాష్ట్రాలకు చెందిన చేనేత ఉత్పత్తులను ఆప్కో, కో-ఆప్టెక్స్ స్టోర్లలో విక్రయించేలా ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో ఈ ఏడాది రూ.9 కోట్లకు పైగా వ్యాపారమే లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

ఏపీ మంత్రి సవిత, తమిళనాడు మంత్రి గాంధీ సమక్షంలో అధికారుల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ? ఏపీలో తయారయ్యే చేనేత ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ కల్పించేందుకు తమిళనాడు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు.

ఇంటర్ హాల్ టికెట్లు విడుదల..

అమరావతి, ఫిబ్రవరి 21: ఆంధ్రప్రదేశ్‌లో మరికొద్ది రోజుల్లో ఇంటర్మీడియట్ పరీక్షల ప్రారంభం కానున్నాయి. ఆ క్రమంలో హాల్ టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం విడుదల చేసింది. మార్చి 1, 3వ తేదీల నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

అయితే ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లను వాట్సప్ గవర్నెన్స్‌లో అందించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన విషయం విధితమే. ఇక ఇంటర్మీడియట్ బోర్డు అఫీషియల్ వెబ్‌సైట్ నుంచి సైతం వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కార్యదర్శి తెలిపారు.

ఇటీవల ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను సైతం వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయం కల్పించింది ప్రభుత్వం. ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ కలిపి దాదాపు 10 లక్షల మందికి పైగా విద్యార్థులు.. పరీక్షకు హాజరుకానున్నారు. అయితే ఫీజులు చెల్లించ లేదంటూ విద్యార్థులకు ప్రైవేటు కాలేజీలు హాల్ టికెట్లు జారీ చేయకుండా.. ఆపేయడం వంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

అందులోభాగంగా వాట్సప్‌లోనే హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా నిర్ణయం తీసుకుంది. వాట్సప్ నంబరు 9552300009 ద్వారా ఇంటర్ హాల్‌టికెట్లను సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మరోవైపు 10వ తరగతి విద్యార్థులు సైతం వాట్సప్?లోనే హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా విద్యాశాఖ చర్యలు చేపడుతోంది.

ఇంటర్మీడియట్ పరీక్షలు ఫస్ట్ ఇయర్ మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఇవి మార్చి 19వ తేదీతో ముగియనున్నాయి. అలాగే ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు మార్చి 3 నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి.

తెలంగాణ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
డా. మాడభూషి రంగాచార్య స్మారక సంఘం

ఆహ్వానం

2024 సంవత్సరానికి
డా. మాడభూషి రంగాచార్య స్మారక కథా పురస్కార ప్రదానం
శ్రీ పి.శ్రీనివాస్ గౌడ్ గారికి
('మార్జినోళ్ళ' కథల సంపుటి)

సభాధ్యక్షులు
శ్రీ సుధామ

ముఖ్య అతిథి, బహుమతి ప్రదాత
శ్రీ